# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సారస్వత పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine*

*from The Telugu Fine Arts Society, Inc.*



దసరా
శుభ
కాంక్షలు

[redacted]

Non-Profit
Organization
Bulk Rate
U.S. Postage
PAID
[redacted]

OCTOBER 1991

Address Correction Requested

# SWARNA JEWELERS

*Dealers in*

## 22 Kt/24 Kt Jewelry & Gold

* Bangles
* Chains
* Rings
* Necklaces
* Coins
* Bars
* Kadas
* Chains
* Laxmi & Ganesh Coins
* Corals & Jades
* Silverware

* ALSO DIAMONDS & DIAMOND JEWELRY BY ORDER

invite you to their new show room at

284 Queen Anne Road
Teaneck, NJ 07666

11 AM to 7 PM EVERYDAY EXCEPT TUESDAY

**Phone: (201) 836-8802**
**Fax: (201) 836-4640**

Latest Designs
Excellent Workmanship
Reasonable Prices
Guaranteed Quality

Directions: **From Route 80 East & NJ Turnpike North:** Take exit 70 and follow 70B for Teaneck - Turn left at third light onto Queen Anne Road. **From Route 4:** Take exit for Queen Anne Road. **From NY City:** GW Bridge to Route 80 local and exit 70. Left on 1st light and left on third light onto Queen Anne Road.

*We also specialize in Mail Order & Exhibition Sales*
Krishna Rao & Jayabharahi Korapati

పవర్ ఫెయిలయి ఫ్యాను ఆగిపోవడంతో ఉక్కపోతకు వటుక్కున మెలకువ వచ్చింది సుభద్రకు. గోడ గడియారం పావుతక్కువ ఐదు గంటలు సూచిస్తోంది. ప్రక్కకు మాసింది. భర్త మంచం ఖాళీగా వుంది. 'ఇంత ప్రొద్దునే ఈయన ఎక్కడికెళ్ళారు చెప్మా' అను కుని లేచి తలుపుతీసి మాసింది. ధనుర్మాసపు వరిగాలి ఒళ్ళు జిల్లుమనిపిస్తోంది. వీథిలోని ఆడవాళ్ళు ఒక రొకరే లేచి ఇళ్ళముందు ముగ్గులేస్తున్నారు.

వీథిగేటు దగ్గర ఎవరికోసమో మాస్తున్నట్టుగా నిలబడివున్నాడు గోపాలం. భర్త ప్రవర్తన విచిత్రంగా తోచింది సుభద్రకు. గత నాలుగు రోజులుగా గోపాలం [illegible] వీధి గుమ్మంలో నిలబడి ఎవరికోసమో ఆత్రుతగా ఎదురుమాపులు మాడడం.

"ఏమిటండీ ఇక్కడ నిలబడ్డారు" అడిగింది భర్తను.

"ఏం లేదులే. నువ్వెళ్ళి పడుకో" అన్నాడు గోపాలం. అతని కంఠంలో ఎలాంటి భావమూ లేదు.

లోపలికొచ్చి మంచంమీద పడుకుంది సుభద్ర. 'ఈయనకేమైందీ? తను పుట్టింటికెళ్ళిన ఈ నెల రోజులలో మరెవరితోనన్నా...' ఆపైన ఆలోచించలేకపోయింది.

## ఎదురుచూపులు

సరిగ్గా అదే సమయంలో ఎదురింటావిడ ఏమండోయ్ ఆ గోపాలాన్ని గమనించారా? ఆడవాళ్ళు ముగ్గులేసే సమయానికి వచ్చి వీథి వాకిట్లో నిలబడి దొంగమాపులు మాస్తున్నాడండీ. వీథిలోకి వెళ్ళాలంటే వచ్చే సిగ్గుగా వుంది."

"అతన్ని మాస్తే అలా కనిపించడే."

"నాలుగయిదు రోజులనుంచే యిలా..."

"నేను కనుక్కుంటాలే."

ఇంచుమించు ఇలాంటి సంభాషణలే అన్ని ఇళ్ళలోనూ జరిగాయి. మగవాళ్ళందరూ కలిసి సాయంత్రం గోపాలం గారింటికి వెళ్ళారు.

"మాడండి గోపాలంగారూ! మీరు ఈ వీథిలో వుండదల్చుకోలేదా?" వార్నింగ్ ఇస్తున్నట్టుగా అన్నాడు ఎదురింటి కామేశం, చిన్నసైజు రాజకీయ నాయకుడు.

"ఏమిటండీ మీరు మాట్లాడేది?"

"వారం రోజులుగా గమనిస్తున్నాను మిమ్మల్ని. మీ ప్రవర్తనేం బాగాలేదు. మీరలా వీథిలో నిలబడి దొంగ మాపులు మాస్తుంటే ఆడవాళ్ళు బయటికి రావాలంటేనే భయపడుతున్నారు. మీ పద్ధతి మార్చుకోకపోతే న్యూసెన్సు కేసుకింద కృష్ణ జన్మస్థానం దర్శించాల్సి వుంటుంది" వ్యంగ్యంగా అన్నాడు పక్కింటి పార్వతీశం. అతను ఈ మధ్యనే ప్రాక్టీసు పెట్టిన లాయరు.

"నన్ను పూర్తిగా అపార్థం చేసుకున్నారు మీరు. రేపు ఒకటో తేదీ నుంచి న్యూస్ పేపరు తెప్పించుకుందామనే ఉద్దేశంతో పేపర్ బాయ్‌కి చెప్పడంకోసం ఇలా వీథి గుమ్మంలో నిలబడుతున్నాను తప్ప మరే దురుద్దేశంతో కాదు. అయిదున్నర దాటితే వాడ్ని పట్టుకోవడం కష్టం కనుక చేకువఝామున నాకీ జాగారం తప్పలేదు" చావు కబురు చల్లగా చెప్పాడు గోపాలం.

— ఎం.అంజిరెడ్డి

"హలో! మీ దగ్గర సుత్తిలాంటిదేమైనా వుంటే ఇస్తారా?" అని హోటల్ మేనేజర్ని అడిగాడు సదానందం.

"వుందిగాని ఎందుకండీ?"

"ఆ! మరేంలేదు మీ సర్వర్ తెచ్చిన గారెలు కాస్తగట్టిగా వుంటేను" అన్నాడు సదానందం. — గోలి గురుప్రసాదరావు.

రామవరం


3

WE ARE #1 AND THE OLDEST GOLD DEALER IN TOWN

JEWELS INDIA INC.
at Sam & Raj

The Trendsetters in diamond & Gold jewelry

24 KT. Bangles
CHAINS & KARA BARS & COINS
22 KT. Jewelry
CORAL JADE PEARLS ETC.



Gold $20.00 oz over the London Closing Rates
All merchandise sold will even be guaranteed & approves in India by
Jewels de paragon Bangalore - 560 001

GOLD LINES
(718) 507-1222
(718) 507-1523

MAIL ORDERS ACCEPTED
Closed Tuesdays

In case of any problem, just tell us and we will make good your loss even after you return from India.
We trust and respect your word why go somewhere else?
DO NOT SETTLE FOR LESS—BUT THE BEST

37-08 74th Street, Jackson Heights, NY 11372

While You Are in India Visit:




JEWELS DE PARAGON
Diamond Merchants, Jewelers & Manufacturers
Ranthnam's Complex, 10/5 Kasturba Road
(Opp. Mahatma Gandhi Park) Bangalore-560 001
TEL: 577024 - 579636

JEWELRY PIONEERS IN U.S.A. & INDIA


పాఠకులకు

దసరా

శుభాకాంక్షలు.



# తెలుగుజ్యోతి

తెలుగుకళాసమితి ద్వారా వెలువడుచున్న సారస్వత పత్రిక

సంపుటి 8 అక్టోబరు 1991 సంచిక: 10

## THE TELUGU FINE ARTS SOCIETY, INC.

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.

తెలుగు కళాసమితి



**Board of Trustees**
**1990 & 1991**

*President*
Dr. M. P. Bhavaraju
1061 Vail Road
Parsippany, NJ 07054
(201) 334-4586

*Vice President*
Mr. Mahesh Saladi
(718) 728-4928

*Secretary*
Dr. K. V. Rao
47-07, Burling St
Flushing, NY 11355
(718) 886-4647

*Treasurer*
Mr. Krishna S. Vemuri
(908) 249-8468

**Committees**

*Annual Events & Youth Activities*
Ms. Kalpana Chamarthi
(201) 473-0798

*Membership Services*
Mr. Venkata N. Meka
(201) 947-0910

*Special Programs*
Dr. M. D. N. Rao
(812) 378-4927

*Philanthropic Projects*
Mr. Munagala V. Ramana
(908) 888-9548

*Community Affairs*
Mr. Satya N. Jasti
(718) 672-1024

**Editor, Telugu Jyothi**
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
(908) 463-0876



We acknowledge with thanks Mr. Thotakura Raghu, Editor and the Management of Andhra Jyothi Weekly and Mr. K.V. Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines.
-TFAS & TJ Committees.


## మా మాట

సెప్టెంబరు 28.29 వ తేదీల లో Memphis, TENN లో జరిగిన తానా కార్యవర్గ సమావేశములో 1993 లో జరుగ నున్న నవమ తానా సభలను "విశ్వ తెలుగు ప్రజా సమ్మేళనము" గా ఏర్పరచి న్యూయార్క్/ న్యూజెర్సీ ప్రాంతములో జరుప వలెనని నిశ్చయించింది. ఇది మన ప్రాంతంలో వారికందర కూ ఆనందమైన విషయం. 1977 లో నిర్వహించిన ప్రథమ తెలుగు సమ్మేళన ము తర్వాత యిన్నేళ్ళకు మళ్ళీ ఆ సభలు యిక్కడ కు రావడం, ప్రథమంగా 'విశ్వ తెలుగు ప్రజా సమ్మేళనము" అవడం ముదావహం. త్వరలోనే ఆ విషయాలన్నీ మన పత్రికలో ప్రకటించ బడుతాయి.

నన్ను (కిదాంబి రఘునాథ్) ను TANA COMMERCE COMMITTEE CHAIRPERSON గా నియమించారు.

ఇంతవరకు
కిదాంబి రఘునాథ్

మహిషాసుర మర్ధని
— నాని
విజయవాడ

## విషయసూచిక


1. ఎదురు చూపులు .. కథ ... ఎం. రంజిరెడ్డి ........ 3
2. DEEPAVALI PROGRAM ........ 5
3. మా మాట ........ 4
4. అభయవర్ధని అమ్మవారు .. పురాణపండ రంగనాథ్ .... 6
5. ఊసల రాత్రులు .. గేయం .. సుశీల ........ 6
6. జగముల కాపాడే జగదంబిక .. రా. కృ ........ 7
7. విజయదశమి ఆకాంక్ష .. గేయం ... అమూల్యశ్రీ .... 7
8. 20 QUESTIONS .... KV RAO ........ 9
9. కాశ్మీర గాథలు ... రెంటాల గోపాలకృష్ణ ........ 10,11
10. స్వప్నము ... బంగారు సరోజినీదేవి ........ 13
11. బాబోయ్ .. పంబైకొట్టు ఆంధ్రులే .. గేయం .. Ms [illegible] ... 13
12. దసరా వేడుకలు .. ఓ. సావిత్రి ........ 14,15
13. తరం - తరం .. కథ ... స్రవంతి ........ 17
14. FROM THE PRESIDENT ... MPB ........ 19
15. constitution & byelaws ........ 20,21,22
16. కర్ణాటక సంగీతంలో కల్పన పరమార్థం .. పి.వి.ఆర్ .... 23
17. తానా ప్రయాణం ... లక్ష్మీ రావు సం ........ 35
18. అమెరికాలో [illegible] .. పార్వతి ........ 25
19. మన సాహిత్యం ... కథ .. డా. కర్రి శివాజీ ........ 26,27
20. ప్రేమించే వయసు .. మల్లాది వెంకటకృష్ణమూర్తి ... 27
21 MATRIMONIALS ........ 29
23. తెలుగు పలుకులు .. చలపతి మాచకొండ .... 29
24. పునరావృత్తం .. కథ .. ప్రొ. ఎస్. చంద్రశేఖర్ ........ 30,31
25 Letter to the Editor ........ 31
26. ఎడారిలో ఒక లవ్ .. వంశీకృష్ణ శాస్త్రి ... 32,33,34
27. ANSWERS TO 20 QUESTIONS ........ 36
28. WHO WINS THE GAME? ROMAN Gupta ........ 25



**EDITORIAL COMMITEE:** Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mr. Rama K. Chalikonda, Dr. K.V. R. Chary, Mr. Venkaiah Dama, Dr. Ben Gupta, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K. V. Rao, Mr. Srinivasa Rao, Dr. P. Venugopala Rao, Mr. Mahesh Saladi, Mr. Laxminarayana Tangirala.


==================================


ADVERTISEMENT DONATIONS:

Inside Full Page: $300, Half Page: $175, Quarter Page: $100 per year. For cover ads please call the editor. Our year starts in January and we usually prorate the ads thru December.


**********************************


The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or The Telugu Fine Arts Society.

# TELUGU FINE ARTS SOCIETY

proudly presents

## A Grand Deepavali Program

**On Saturday, November 9, 1991 at 5 PM**
**at New Brunswick High School**
**1125 Livingston Ave., New Brunswick, NJ 08901**

Program:
5.00 - 6.30 PM: Dinner; 6.30 - 7.00 PM: Business Meeting
7.00 - 9.30 PM: Cultural Program: **"PELLI ROJU" - a play - Yerraguntla Raghunatha Rao, Murukutla Rajagopal, Madduri Bala, Kalidindi Sanyasi Raju & Party, Music, Short Skit, Dances etc.**

Directions: 1) **NJTP** Exit 9 to Rt.18N to Rt.1S*; 2) **GS PkwyS** to Exit 130 to Rt.1S*; 3) **GS PkwyN** to Rt.287N to Rt.1S*; 4) **Rt.287 N or S** to Rt.1S*; 5) **BQ Expressway (278)W** to Verrazano-Narrows bridge to Rt.440S to Outerbridge Crossing to Rt.287N to Rt.1S* -

* On Rt.1S, pass the TL at Rt. 130 - After 2nd TL exit for Rt. 26 N (Livingston Ave.) - Pass 3 TLs and find the school on the left.

*On Rt.1N after Cozzens Ln. TL in No. Brunswick, take exit for Rt. 26 N (Livingston Ave.) Pass 3 TLs and find school on left.

తెలుగు కళా సమితి
సగర్వంగా సమర్పించు

"దీపావళి వేడుకలు"

శనివారం, నవంబరు 9, 1991
సాయంత్రం 5 గంటలకు
న్యూబ్రన్స్‌విక్ హై స్కూలు.
1125 లివింగ్‌స్టన్ ఎవెన్యూ, న్యూబ్రన్స్‌విక్

కార్యక్రమం

5-6.30 వరకు ... విందు భోజనము
6.30 7.00 వరకు .. సమావేశము
7: 9.30 వరకు .. సాంస్కృతిక కార్యక్రమము
"పెళ్ళిరోజు". నాటిక.. యర్రగుంట్ల రఘునాథరావు, మురుకుట్ల రాజగోపాల్ మద్దూరి బాల - కలిదిండి సన్యాసి రాజు గారలచే.. సంగీతం, నృత్యం.. మొదలైనవి కూడాను.
డైరెక్షన్స్ కోసం ప్రక్కన చూడండి

FOR INFORMATION PLEASE CALL
Dr. Murty Bhavaraju (201) 334-4586
Kalpana Chamarti (201) 473-0798


Rated "One of the Best" Indian Restaurants in New Jersey by the *New York Times* & "Very Good" by the *Star Ledger*

# CHAND PALACE

**79 Washington Street (Rt. 24 W.)**
**Morristown**

**539-7433**

FINE EXOTIC INDIAN CUISINE
A MAGICAL DINING EXPERIENCE
Featuring Seafood • Vegetarian • Meat Dishes
Prepared With Mild, Medium Or Hot Spices
Discover & Enjoy The Exotic New Flavors From Our Tandoor (Clay) Oven

Open For Dinner 7 Days
•••••
Open For Lunch Mon-Sat 11:30am - 2:30pm
•••••
We Arrange For Private Parties, Birthdays, Weddings
•••••
Full-Service On & Off-Premise Catering
•••••
Parties & Corporate Functions - All Occasions
•••••
Complete Take-Out Service




**50% OFF**
**Second Dinner of Equal or Lesser Value (Minimum 2 Dinners)**
With This Coupon • Limit One Per Table
Not To Be Combined With Other Offers
Expires 7-7-90

**$3 OFF**
**Any Luncheon Check of $10 or More. Buffet Excluded**
With This Coupon • Limit One Per Table
Not To Be Combined With Other Offers
Expires 7-7-90

**$3 OFF**
**Any Take-Out Order of $10 or More**
With This Coupon • Limit One Per Table
Not To Be Combined With Other Offers
Expires 7-7-90

## శరన్నవరాత్రులు సందర్భంగా

ఇది దసరా ఉత్సవాల సమయం. ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుంచి దశమి వరకు జరిపే నవరాత్రి పర్వం ఇది. వీటినే శరన్నవ రాత్రులు అంటారు. ఈ తొమ్మిది రోజులూ శ్రీ రాజరాజేశ్వరీదేవిని భక్తి ప్రపత్తులతో పూజిస్తారు. అనేక రూపాలలో ఆరాధిస్తారు. కాశ్మీరం నుంచి కన్యాకుమారి వరకు, అటకం నుంచి కటకం వరకు అమ్మవారిని పద్దెనిమిది శక్తి రూపాలలో కొలచే ఆచారం వుంది.

వర్షాలు వెనకపట్టి, శరదృతువు వచ్చే ఈ సమయంలోనే పూర్వం రాజులు యుద్ధాలకి బయలుదేరేవారు. జైత్ర యాత్రలకు ముందు శక్తి స్వరూపిణి, పురుషార్థ ప్రదాయిని అయిన శ్రీ మహాదేవిని ఆరాధించడం మన సంప్రదాయం. మధుకైటభుల్ని, శుంభ నిశుంభుల్ని, మహిషాసురుణ్ణి సంహరించి ఆ జగన్మాత ఈ లోకానికి దుష్టుల భయం లేకుండా చేసింది. అదంతా అంబికా విజయ గాథ. కల్పాంతాల నాటి కమనీయ కథ.

తర్వాతి కాలంలో రాముడు రావణునిపై విజయం సాధించిన దీసమయంలోనే అంటారు. అందుకే ఉత్తరాదివారు దసరా సమయంలో రామ్‌లీలా ఉత్సవం చేస్తారు. పాండవులు (అర్జునుడు) ఈ సమయంలోనే 'శమీపూజ' చేసి ఉత్తర గోగ్రహణ విజయం సాధించారని భారత కథ. ఇలా శరన్నవరాత్రులకి వైదిక, ఐతిహాసిక ప్రతిపత్తి వుంది. ఆధునిక కాలానికి వస్తే బడి పిల్లలచేత పలకలు పట్టించి, ఉత్సాహ ప్రదాయిలైన పాటలు పాడిస్తూ గ్రామ సంచారం చేసే ఆచారం వచ్చింది. మైసూరు దసరా ఉత్సవాలు సంగతి జగద్విదితం. విజయవాడ కనకదుర్గమ్మవారి నవరాత్రి వేడుకల సంరంభం, అలంకార సమర్పన వైభవం వర్ణనాతీతం.

### మూల పూజలు: ముగురమ్మలు

శరన్నవరాత్రులలో అష్టమి, నవమి, దశమి-, ఈ మూడు (చివర) రోజులలో ఆస్తికులు మూల పూజలు చేస్తారు. మూలానక్షత్రంతో ఈ పూజలారంభం అవుతాయి. ఈ తిథుల్నే దుర్గాష్టమి, మహార్నవమి, విజయదశమి అని పిలుస్తారు. దసరా ఉత్సవాలలో ఈ మూడు రోజులకి విశిష్టత వుంది. శ్రీ రాజ రాజేశ్వరీ దేవిని శ్రీ మహా సరస్వతి, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాకాళి రూపాలలో అర్చిస్తారు. ఆ మూల పూజల వైశిష్ట్యం తెలుసుకొందాం:

### శ్రీ సరస్వతి

ఈ సృష్టి అంతటికీ ముందు పుట్టినది శబ్దం కనక శబ్ద స్వరూపిణి అయిన సరస్వతిని పూజిస్తారు. సరస్వతీ దేవినే వేదమాత, భారతి, వాగేశ్వరి, శారద మొదలైన పేర్లతో పిలుస్తారు.

సరస్వతి శబ్దానికి మూల రూపం 'సరసి'. అంటే నీరు లేక నీటి సంబంధమైన అని అర్థం. ఐతే ఋగ్వేదంలో సరస్వంతవ్ అనే పదాన్ని 'సూర్యుడి'ని ఉద్దేశించి చెప్పారని, అఖండ జ్యోతికి యిది పర్యాయ పదమని వ్యాఖ్యాతలు చెప్పారు. అగ్నికి పర్యాయ పదంగా దీనిని ఉపయోగించినట్లు భావించారు. దివ్య కాంతిమయ, జీవ జలాన్ని



K.N.L.S. జ్యోతి. నెల్లూరు.

# అభయ వర్ధని 'అమ్మవారు!'

ప్రవహించే నది కనుక సరస్వతి నది అని వ్యవహరించారు. ఐతే దీనిపై వాదోపవాదాలు

ఆమె - ఆ అమ్మ...  
అఖిల లోకాశ్చర్యకర సౌందర్య  
లీలా విలాస విభ్రమావిర్భావ!  
శ్రీ మద్దివ్య మంగళ విగ్రహ  
శ్రీ మద్దివ్య కైలాసాశ్రిత సకల  
జన సంరక్షణ నిమిత్త వైభవ  
రక్షణ ద్యవతార! శ్రీ మహా విభూత!  
శ్రీ రాజ రాజేశ్వరి! పార్వతి! జగన్మోహిని!

వున్నాయి. కాగా ఋగ్వేద కాలంలో నీటిని, స్త్రీని సమానార్థక శబ్దాలతో పిలచే వారు కనుక 'సరస్వంతవ్' అనే ఋగ్వేద పదానికి సూర్యుడు, తేజో రూపిణి అయిన దేవత అని అర్థం చెప్పుకోవలసి వుంటుంది. సృష్టి ప్రారంభంలో వెలుగొందిన సూర్యుడికీ, ఆ తదుపరి ఏర్పడిన జలధాతువుకి కూడా ఈ పదం వర్తించిందన్న మాట. ఇది వేద కాలపు సరస్వతి.

కాలక్రమంలో ఈ సరస్వతినే అక్షర, పద, భాషా సాహిత్య దేవతగా సారస్వతేయులు సంభావించారు. ఆమె పేరున ఈ సంస్కృతిని సారస్వత సంస్కృతి అన్నారు.

భరత వంశానికి భారతి మూల దేవత కనక ఈ దేశం ఆమె పేరున భారత దేశం అయింది. సకల విద్యా ప్రదాయిని అన్న భావనతోనే సాధకులు సరస్వతిని వీణాపాణిగా అక్షమాలా ధారిణిగా, హంస వాహినిగా రూపకల్పన చేశారు. సకల శబ్ద రూపిణి సరస్వతి. ఆ రూపాన్ని కాదనుకొంటే అంతా శబ్ద మయమే. ఇదే సరస్వతి సమారాధనకి పరమార్థం.

### శ్రీ మహాలక్ష్మి

ఈ సృష్టి అంతా ఏరూపమూ, ఏ రసమూ, యేగంధమూ లేక నిరాకార స్థితిలో వున్నప్పుడు సరస్వతి, లక్ష్మిని ఆధారం చేసుకొని చరాచరమైన సృష్టి చేసిందని తత్త్వవేత్తలు అంటున్నారు. సంకల్పం సరస్వతిది కాగా, కార్యాను వర్తనం లక్ష్మీదేవి చేసింది. లక్ష్మి లేని తావు లేదు. అయితే ఆమె ఎక్కడా స్థిరంగా నిలవదు. చైతన్య శక్తిని, సంయోగ వియోగ భావాన్ని లక్ష్మి శబ్దంతో వెల్లడించారని వేదవిదులు అంటారు.

కాగా, క్షీర సాగర మథన సమయంలో లక్ష్మి పుట్టిందని, శ్రీ మహా విష్ణువు ఆమెను పెళ్ళి చేసుకొన్నాడని పురాణ కథ. అయితే వేదంలో, ఉపనిషత్తులలో లక్ష్మికి ఎలాంటి రూపాన్ని యివ్వలేదు. ఒక భావాత్మక శక్తిగా ఆమెను వర్ణించారు. భూగోళంపై అక్షాంశ రేఖాంశాలు ఎలా భావన చేయబడ్డాయో అలాగే లక్ష్మి గురించి ఆర్య ఋషులు ఒక భావన చేశారు. ఇది ఒక శక్తి ధార. మనిషి శరీరంలోని షట్చక్రాలలో సంచరించే జీవశక్తి అది.

అథర్వ వేదంలో ఆమెను 'ఇష్టా', 'అనిష్టా' అనే రూపాలలో నిర్వచించారు. 'ఇష్టా' లక్ష్మిని పుణ్యలక్ష్మి అని 'అనిష్టా లక్ష్మి'ని పాప లక్ష్మి అని, జ్యేష్టా లక్ష్మి (దరిద్రదేవత) అని పిలిచారు. ఋగ్వేదం (శ్రీసూక్తం) లక్ష్మీదేవినే భూదేవిగా వర్ణించింది. 'కమలే-కమలాలయే' అనే పద ప్రయోగంవలన భూమి గుండ్రంగా వుందని, వికాస శీలంగల దని సూర్యానుసరణి అని అర్థం అవుతుంది. పురాణ కాలంలో సంపదకి అధిదేవతగా లక్ష్మిని పూజించారు. నవ వధువులకి ఆమెను అధిష్ఠాత్రిగా భావించారు. అష్ట లక్ష్ముల భావన కూడా అటువంటిదే. అదే నేటికీ కొనసాగి వస్తున్నది. సంపద వుంటే లక్ష్మీ సాక్షాత్కారం, సంపద లేకుంటే జ్యేష్టాదేవి (దరిద్ర) పీడనం. జీవితంలోని బొమ్మ, బొరుసు వంటి ఈ సత్యానికి సంకేతార్థం లక్ష్మి.

### శ్రీ మహాకాళి

సృష్టిలో నిర్మాణాత్మక శక్తి లక్ష్మీ సరస్వతులైతే, విచ్ఛేదక శక్తి మహాకాళి. ఈమె పార్వతీ దేవి అవతారం. ఈమెనే 'కౌశిక' అంటారు. ఈ అవతారంలో ఆమె శుంభ, నిశుంభాది రాక్షసుల్ని చంపింది. ఇది అంబా విజయ కథ.

ఐతే బ్రహ్మాండ (కాస్మిక్) శక్తికి శివుడు సంకేతం కాగా ఆ శక్తి యొక్క చైతన్య స్వరూపానికి ఈ కాళి ప్రతీక. ఈ రెండింటిని విడదీయడం కష్టం. అందుకే శివుడు అర్థ నారీశ్వరుడయాడు. అమ్మవారు శివాని అయింది. దుష్ట సంహారం చేసి, శిష్ట రక్షణం చేసే మహాకాళి అవతారాలు, వైభవ విక్రమ విశ్వరూపాలు గురించి దేవీ భాగవతం, మార్కండేయ పురాణం చక్కటి కథల్ని అందించాయి.

### ఫలశ్రుతి

దసరా ఉత్సవాల సందర్భంగా పలకలుపట్టి సరస్వతీదేవిని ప్రార్థించినా, చైతన్యవంతులై లక్ష్మీ ఆరాధనం చేసినా, సీమోల్లంఘనం, శమీపూజాదులు చేసి, సమాజంలో చెడుని అంతం చేయడానికి ఉద్యమించినా ఫలితార్థం ఒక్కటే.' ముగురమ్మల సాక్షిగా ముక్తికి సోపానాలు వేసుకోవడం. సమాజ పురుషుని దివ్య దేహంలో అంగీభూతులం కావడం. దసరా వేడుకల ఫలశ్రుతి, పరమార్థం ఇదే! ఇది భరత వాక్యం!

— పురాణపండ రంగనాథ్

## ఊహల - రాత్రులు

నిరంతర శ్రమతో  
నిత్యం బ్రతుకు గూర్చి  
ఆలోచిస్తూ, కాలాన్ని సాగిస్తున్నా  
కాని, రాత్రవగానే  
నీ జ్ఞాపకాల్ని, నీ రూపాన్ని  
తలుచుకుంటా ఓ క్షణం!  
అప్పుడు వూహల వూయలలో  
ఆనందంగా వూగుతా క్షణం!

—సుశీల

## విజయదశమి ఆకాంక్ష.

సీతామహాసాధ్విని చెరపట్టినందుకు
మహాపాతకుడైన రావణాసురుణ్ణి
హతమార్చిన శ్రీరామచంద్ర మహాప్రభూ!
నీ సీతా మహాసాధ్విని బోలిన
శత సహస్ర సాధ్వీమణుల్ని
ప్రతినిత్యం చెరబడుతున్నారు
నవ నాగరిక నరరూప రావణాసురులు
వాళ్ళ దురంతాల నంతంచేసేవారు లేరయా
మళ్ళా నీవైనా అందుకవతరించుమయా!

లోక కంటకుడైన మహిషాసురుణ్ణి
పీక నరికి పీడ విరగడ చేసిన
ఆది పరాశక్తి! అంబ! దుర్గా మాతా!
ప్రగతి నిరోధక శక్తులైన
యుద్ధోన్మాదం-ఉగ్రవాదం-కులతత్వం
స్వార్థం-అవినీతి-అసూయ
ఈ అరిషడ్వర్గ మహిషాసురుల
ఆగడాల్ని అరికట్టే వారే లేరమ్మా
అందుకు నీవైన మరల అవతరించవమ్మా

ఉత్తర గోగ్రహణ సమయాన
అజ్ఞాతవాసం నుండి బయటకొచ్చి
గోవుల్ని స్వాధీనం చేసుకుపోతున్న
దుర్మార్గులు కౌరవుల్ని తరిమి కొట్టిన
గాండీవీ! పాండవ మధ్యమా! భారత వీరా!
గోవుల్లాంటి కోట్లాది శ్రమ జీవుల్ని
కట్టు బానిసల్ని చేసి-వెట్టి చాకిరి చేయించుకొంటున్న
దుష్ట కౌరవుల్లాంటి-బడా బూర్జువా దొరబాబుల
కుటిల పన్నాగాలకి ఫుల్‌స్టాప్ పెట్టే వారే లేరయా
కిరీటీ! నీవైనా మరొకసారి నిలకు రావయా!

శ్రీరామచంద్రా! దుర్గా మాతా! భారత వీరా!
మీరొకసారి మరలా ధరణిపై అవతరించాలి
మానవ యువతరాన్ని ఆవహించాలి!
మానవతరం ధర్మోద్ధరణకై నడుం బిగించాలి
మా యువతరం నవ చైతన్యవంతమై ముందుకునడవాలి
ఈ శ్రామిక వర్గం మహాశక్తిలా విజృంభించాలి
ఈ అభినవ రావణాసురుల ఆగడాలు
ఈ నరరూప మహిషాసురుల దురాగతాలు
ఈ ధనమదాంధ బూర్జువా కౌరవ
దుష్ట పన్నాగాలు -
అరికట్టాలి! అంతమైపోవాలి
ఈ అవనీతలమెల్ల నవమానవతా చిగురించి
సమతాభావం వెల్లి విరియాలి
సర్వ మానవాళి సుఖశాంతులతో వర్థిల్లాలి
అప్పుడే నాకు దసరా సరదా!
ఆ క్షణం కొరకు నే కలలు కంటున్నా
ఆ శుభదినం ఎంతో దూరంలేదని దర్శిస్తున్నా
ఆ సుదినం కోసమై నే నిరీక్షిస్తున్నా
అదే! అదే నా యీ విజయ దశమి ఆకాంక్ష!

— అమూల్యశ్రీ

## జగముల కాపాడే జగదంబిక

దుర్గముడనే రాక్షస రాజుకు దేవతలంటే సరిపడేది కాదు. వేదాలవల్లనే దేవతలు బలవంతులయ్యారని అతని ప్రగాఢ నమ్మకం. వేదాలు లేకపోతే యజ్ఞ యాగాదులు లేవు. యజ్ఞాలు లేకపోతే హవిస్సు (హోమద్రవ్యం)లో దేవతలకు భాగం వుండదు. హవిస్సు లేకపోతే దేవతలు నిర్వీర్యులవుతారు. శక్తి కోల్పోతారు. పదవులు కోల్పోతారు. కనుక దేవతలను జపాలు లేవు. హోమాలు లేవు. యాగాలు లేవు. అపరకర్మలు లేవు. ఏవీ లేవు. అన్నీ ఆగిపోయాయి. దేవతలను వృద్ధాప్యం పట్టుకుంది. రోగాలు పట్టి పీడించాయి. దుర్గముడు వాళ్ళను దేవలోకం నుంచి తరిమికొట్టాడు. సృష్టి అల్లకల్లోలమైంది. త్రాగేందుకు చుక్కనీరు కూడా లేకుండా పోయింది. అప్పుడు మహర్షులు, విప్రులు, దేవతలు జగదాంబి



K.N.L.S. జ్యోతి. వెల్లూరు.

నాశనం చెయ్యాలంటే వేదాలను ముందుగా నాశనం చెయ్యాలని దుర్గముడు అనుకున్నాడు. అందుకని హిమాలయాలకు పోయి తపస్సు చెయ్యడం ప్రారంభించాడు. వెయ్యేళ్ళు తపస్సు సాగింది. అప్పుడు బ్రహ్మ ప్రత్యక్షమై నీకేం వరం కావాలో కోరుకోమన్నాడు. 'నాకు వేదాలు కావాలి. ముల్లోకాల్లో గల బ్రాహ్మణులు, దేవతలు నేర్చిన మంత్రాలు నా నోటి వెంట ఆశువుగా రావాలి. ఆ మంత్రాల అధిదేవతలు నా ఎదుట నిలబడి నాకు లొంగివుండాలి. దేవతలను నిర్జించే శక్తి నాకు కలగాలి' అని కోరుకున్నాడు.

బ్రహ్మ అన్నిటికీ అంగీకరించి 'తథాస్తు' అన్నాడు. ఫలితంగా బ్రాహ్మణులు మంత్రాలూ, వేదాలూ మర్చిపోయారు. స్నానాలు లేవు. పూజలు లేవు.

కను రక్షించమని ప్రార్థించారు. అంబిక ప్రత్యక్షమై వాళ్ళ కష్టాలకు కన్నీరు కార్చింది. దానితో నీటి కొరత తీరింది. అంబిక వాళ్ళకు తినేందుకు పండ్లు, దుంపలు ఇచ్చి వాళ్ళ ప్రాణాలు నిలబెట్టింది. అందుకనే దేవిని శాకంభరి అని కూడా పిలుస్తారు.

దుర్గముడి అకృత్యాలు అరికట్టేందుకు దేవి తన సేనతో దుర్గముడి మీదకు దండెత్తి వెళ్ళింది. అప్పుడు దేవి శరీరం నుంచి అనేక వేల శక్తులు ఉద్భవించాయి. ధరణి, బాల, త్రిపుర, భైరవి, కాళి అనే శక్తులు పది వేల చేతులతో ఆవిర్భవించాయి. ఆ దివ్యశక్తుల ధాటికి తాళలేక దుర్గముడి సైన్యం పూర్తిగా నాశనమైంది. చివరికి దేవికి, దుర్గముడికి మధ్య జరిగిన యుద్ధంలో దుర్గముడు ప్రాణాలు కోల్పోయాడు.

— గా.క.



# *The Fastest Way For Your Savings To Grow...*

## Earn highest interest

We pay the highest interest rates allowed by law on money deposited in India. No bank can pay higher rates on Foreign Currency Non Resident (FCNR – US dollars or pounds sterling) or Non Resident External (NRE – rupee) accounts.

## Fast, efficient service

You are a valued customer at SBI, not an account number on a computer screen. Our employees give you fast, efficient service with up-to-date account information. Deposit your money in India and get personal banking service with all the benefits of modern banking technology. Our computerized services are spreading in India to continually improve our services for you.

## It's easy to bank with SBI

Open and operate your accounts by mail. Or call us toll free to get current interest and exchange rates, account application forms or for information about your personal banking needs.

## You can benefit by banking with SBI

* No income, wealth or gift tax in India
* Low minimum balances; no service charges to maintain account
* Deposits fully repatriable in dollars
* Loans freely available against fixed deposits
* Earn interest from day of deposit

CALL TOLL-FREE 1-800-227-4309

**STATE BANK OF INDIA** where your money grows fast

**NEW YORK:** 460 PARK AVE. (57TH ST.) NEW YORK, NY 10022 • (212) 735-9600
42-08 MAIN STREET, FLUSHING, NY 11355 • (718) 445-3900
**LOS ANGELES:** 707 WILSHIRE BLVD., SUITE 1995, LOS ANGELES, CA 90017 • (213) 623-725(
**CHICAGO:** 19 LASALLE STREET, SUITE 200, CHICAGO, IL 60603 • (312) 621-1200



# FIND OUT WHAT YOU SHOULD KNOW ABOUT MONEY MANAGERS. INCLUDING WHETHER YOU NEED ONE.

Investment decisions have become more complex and more people are looking to improve the return on their investments by seeking the expertise of professional money managers.

But how do you know if you need one? How do you choose the right one? And then how do you monitor their performance?

These questions and many more are answered in Shearson Lehman Brothers' special report on professional portfolio management.

Since 1973, our Consulting Services Division has advised thousands of investors. And referred over $50 billion of their assets to professional portfolio managers.

So if you have a portfolio of $50,000 to $50 million, call for our valuable new report.

**SHEARSON LEHMAN BROTHERS**

AMERICAN EXPRESS

**CALL:** 1-800-457-5646

FOR OUR SPECIAL REPORT ON MONEY MANAGERS

Member SIPC ©1990 Shearson Lehman Brothers Inc.

Youth Forum

## TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH

K.V.Rao

In this forum Telugu Jyothi publishes 20 questions and answers on an interesting subject.
This month's subject is TOBACCO.
Tobacco is an annual plant (growing each year), whose leaves and other parts of the plant is used to make cigarettes, cigars, pipe tobacco, chewing tobacco, and snuff. The plant belongs to the nightshade family. Today, tobacco is an important crop in more than 60 countries in the world. It is the no 1 'money earner' amongst the agriculatural products in USA.(exports). Sales of Tobacco products within USA itself is about 14.5 billion dollars a year.

1. What is the botanical name of the tobacco plant ?
2. How did tobacco smoking come into existance ?
3. Can all countries grow tobacco ? If not, why not ?
4. In USA, which states grow tobacco ?
5. What countries import tobacco ? Who is the chief importer from USA ?
6. To what height, does the tobacco plant grow ? How many leaves ?
7. How is tobacco 'cured' ?
8. Which is the biggest cigarette manufacturing unit in USA ?
9. Which is the biggest cigarette manufacturing unit in India ?
10. What is the 'virginia' tobacco in India ?
11. How are snuff, chewing tobacco, pipe tobacco made ?
12. How are cigarettes manufactured ?
13. How does Cuba produce their special tobacco leaf for their cigars ?
14. Which countries produce aromatic tobacco ?
15. After how many days of growth of the plant, is the tobacco leaf cut ?
16. Does tobacco plant ever exhibit 'nutrional deficiency' ?
17. Is over production of tobacco crop a problem ?
18. When did federal government insist on warning labels on cigarettes ?
19. How are cigars manufactured ?
20. Name 3 important groups of diseases of human race connected with tobacco.

ANSWERS .... P.36

**SKYLINE**
**INTERNATIONAL TRAVEL CORPORATION**
307 East 44th Street, Suite 514
New York, NY 10017

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL
PROMPT & EXCELLENT SERVICE
COMPETITIVE AIR TRAVEL FARES

For More Information Please Call:
Mr. Vivian
Chairman

Tel: (212) 573-9016
(212) 370-9392
Tlx: (ITT) 4941370

Member of IATA

# కాశ్మీర గాథలు

రెంటాల గోపాలకృష్ణ

స్త్రీల చిత్తం తెలుసుకోడం ఆ బ్రహ్మకైనా శక్యం కాదన్నారు పెద్దలు. ఒకరితో స్నేహంగా మాట్లాడతారు. మరొకర్ని ఒయ్యారంగా చూస్తారు. ఇంకొకర్ని మనస్సులో తలుచుకుంటూ వుంటారు. అంచేత వారికి స్థిరంగా, మిక్కిలి ప్రియంగా వుండేవాడెవడో మరి, ఎవరూ వుండరేమో! అన్నాడు భర్తృహరి.

భర్త శంకరవర్మ మరణించగానే వైధవ్యం అనుభవిస్తున్న సుగంధ, తాను రాజమాతనన్న విషయాన్ని కూడా విస్మరించి నానావిధ భోగము లందు ఆసక్తురాలైంది. కామ పరతంత్ర అయి ప్రవర్తించసాగింది. ప్రభాకరుడు అనే మంత్రితో చెలిమి చేసి లజ్జ, భయం లేకుండా స్వైర విహారం చేస్తూ వచ్చింది.

## స్వైరిణి సుగంధాదేవి

ప్రియుడికి పూర్తిగా వశంవద అయి సుగంధ, అతని తోడిదే లోకంగా సమస్త సుఖభోగాలు అనుభవిస్తూ, అతన్ని దేశాధ్యక్షుడిగా కూడా చేసింది. స్వార్థపరుడైన ప్రభాకరుడు ఈ అవకాశాన్ని స్వార్థానికి ఉపయోగించు కున్నాడు. కోశాగారంలోని ధనం యావత్తు కొల్లగొట్టి, పొరుగున గల 'ఉదయభాండపురం'పై దండెత్తి వెళ్ళి, శాహి రాజ్యాన్ని చేజిక్కించుకున్నాడు. శాహి రాజ్యాధిపతి 'శాహి' అనేవాడు ప్రభాకరుడికి ఎదురు తిరిగాడు. అందువల్ల తన అధీనమైన 'శాహి' రాజ్యాన్ని 'తోర మాణుడ'నే వాడికి అప్పగించాడు. అతనికి కమలకుడు అని పేరు పెట్టాడు. కాశ్మీర రాజ్యంలో ప్రభాకరుడికి ఎదురులేదు. పైగా జారిణి అయిన రాజమాత సుగంధ తన అధీనంలో వుంది. కాబట్టి రాజమందిరంలో అతన్ని ప్రతిఘటించే వారెవరూ లేకపోయారు. తన తల్లి నీచ ప్రవర్తన, క్షుద్రుడైన ప్రభాకరుడి దుశ్చర్యలు తెలుసు కున్న రాజు గోపాలవర్మ ఎంతగానో పరితపించాడు. వ్యభిచారిణి అయిన తల్లి శత్రువుతో సమానం. ప్రభా కరుడి పీడ ఎలా తొలగించుకోవాలా అని గోపాలవర్మ ఆలోచిస్తున్న సమయంలో, తన ఆటలు సాగవని గ్రహించిన ప్రభాకరుడు, తనకు దూరపు చుట్టము, విద్యావేత్త, మంత్ర తంత్ర నిపుణుడు అయిన రామ దేవుణ్ణి రప్పించి, గోపాలవర్మపై అభిచార ప్రయోగం చేయవలసినదిగా పురి కొల్పాడు.

ఆ విధంగా గోపాలవర్మ, అభిచార ప్రయో గానికి గురియై ప్రాణాలు విడిచాడు. చూశారా? కామంతో కళ్ళు కానక, పరపురుషాసక్తలైన పడతులు తమకు ప్రతిబంధకంగా వున్న కన్న కొడుకులనైనా తుద ముట్టించడానికి వెనుకాడరు. తన ప్రియుడు ప్రభాకరుడి ప్రోత్సాహంతో రామదేవుడనే క్షుద్రుడు, తన కుమారు డైన గోపాలవర్మను మట్టుబెట్టడానికి పూనుకున్నట్టు తెలిసి కూడా సుగంధాదేవి 'కిమ్మ'నలేదు. ఇలాంటి ఘోరాలు, దారుణ నేరాలు రాజవంశ చరిత్రలలో సహజమే కాబోలు!

అయితే, నిజమూ, నిప్పూ దాచినా దాగనట్లే రామ దేవుడు, రాజు గోపాలవర్మను అభిచార క్రియ చేత చంపించాడని లోకానికి తెలిసిపోయింది. దేశం గొడ్డు పోలేదు కదా! కొందరు మంత్రులు, రాజోద్యోగులు రామదేవుణ్ణి కఠినంగా శిక్షించడానికి సంసిద్ధులైనారు. దాంతో రామదేవుడికి ఎక్కడా లేని భయం పట్టు కున్నది. మతి భ్రంశం కలిగింది. తుదకు అతను ఆత్మహత్య చేసుకుని, పాప ఫలం అనుభవించాడు.

ఆ విధంగా రెండేళ్ళు మాత్రమే కాశ్మీర క్షితిని పాలించగలిగిన గోపాలవర్మ అనంతరం, రాజు ఎవరన్న ప్రశ్న ఉదయించింది. గోపాలవర్మకు ఒక సోదరుడు న్నాడు. అతని పేరు సంకటుడు. రాజ వంశీకుడైన ఆ


**INDIVIDUAL ASSET PLANNING CORP.**

PERSONAL FINANCIAL ADVISORS

**Ram Kolluri, CFP, MBA**

Registered Investment Advisor

234 Nassau Street
Princeton, NJ 08542

(609) 683-4488
1-800-637-9955
FAX: (609) 683-7960

Estate Planning and investment management on a fee basis

*FREE initial consultation for TFAS members*






సంకటుడు బికారిలా వీథుల్లో తిరుగుతున్నాడు. గత్యంతరం లేక అమాత్యులు అతన్ని తీసుకునివచ్చి సింహాసనం ఎక్కించారు. కాని, విధి విచిత్రమైనది. పట్టాభిషిక్తుడైన పది రోజులకే ఆ సంకటుడు పరమపదించాడు. శంకరవర్మ వంశం ఇలా క్షయమైపోయింది.

ఈ పరిస్థితుల్లో ప్రజల కోరికపై సుగంధాదేవే కాశ్మీర రాజ్యభారం వహించవలసి వచ్చింది. గోపాలవర్మ మరణించేనాటికి అతని భార్య జయలక్ష్మి గర్భవతి. ఆమెకు పుత్రుడు జన్మిస్తే రాజవంశం నిలుస్తుందని అందరూ ఆశించారు. ఇది మనస్సులో పెట్టుకునే ప్రజలు, ఆ శుభదినం వచ్చేవరకు సుగంధ రాజ్యపాలన చేయాలని వారు అభిలషించారు. క్రమేణా సుగంధ ప్రియుడు ప్రభాకరుడి అధికారం, పలుకుబడి క్షీణించాయి. యోగదశ ఎల్లకాలం వుండదు కదా! అదృష్ట చక్రం గిర్రున తిరిగేటప్పుడు మీద క్రిందు, క్రింద మీద కావడం అనివార్యం. కోడలు కుమారుణ్ణి కంటుందని సుగంధ కూడా ఆశ పెట్టుకున్నది. కాని జయలక్ష్మి ప్రసవించగానే బిడ్డ మృత్యువాత పడడంతో ఆమె ఆశ అడియాస అయింది. తన తరువాత, రాజ్యరమను చేపట్టడానికి రావకులానికి చెందిన వాడెవడున్నాడా అని సుగంధ విచారిస్తూనే వుంది. అలాంటి వాడి కోసం అన్వేషిస్తూనే వుంది.

ఆ రోజుల్లో కాశ్మీరమందు బలమైన పదాతి దళం ఒకటి వుండేది. దాన్ని 'తంత్రి' దళం అని పిలిచేవారు. ఆ దళంలోని వారంతా ఒక్క మాట మీద నిలుస్తారు, ఒక్క త్రాటి మీద నడుస్తారు. ఆ ఐకమత్యమే వారికి బలం. కాశ్మీర భూపతి నిగ్రహించాలన్నా, అనుగ్రహించాలన్నా ఈ పదాతి వర్గమే తగినది. అందువల్ల సుగంధాదేవి ఈ తంత్రివర్గంతో స్నేహంగా వుంటూ వచ్చింది. అంతేకాకుండా, 'ఏకాంగులు' అనే పేరు గల మరొక వర్గంతో కూడా ఆమె మైత్రి సాగిస్తూ, నేర్పుతో వ్యవహరిస్తూ వచ్చింది.

ఒకప్పుడు కామకేళీ విలాసాల్లో మునిగి తేలిన సుగంధ, ఇప్పుడు వయస్సు మళ్ళినందువల్లనో, కలిగిన అనుభవాలవల్లనో మనస్సు మార్చుకొని ధర్మకార్యాల వైపు తన దృష్టి కొంత మరల్చింది. తన పేరు మీద 'సుగంధపురం', కుమారుడు గోపాలవర్మ పేర గోపాలపురం, గోపాలమఠం కట్టించింది. ఆ మఠమందు 'గోపాల కేశవుడు' అనే పేరుతో విష్ణు దేవుణ్ణి ప్రతిష్ఠింప జేసింది. గోపాలవర్మకు మరో భార్య వుంది. ఆమె పేరు నంద. ఆమె రావ కులంలో పుట్టింది కాకపోయినా, వయస్సు చిన్నదే అయినా పారమార్థిక చింతనతో తన పేరు మీద 'నందామఠం' నిర్మించింది. అందులో 'నందస్వామి' అను పేరుతో కేశవుణ్ణి ప్రతిష్ఠింప జేసింది.

రాజ వంశీకుల కథలు చాలావరకు కల్లోలభరితమైనవే. మరొకర్ని సింహాసనం మీదికి తీసుకురావలెనని సుగంధ ప్రయత్నిస్తూ వుండడం మంత్రులకూ, రాజోద్యోగులకూ రుచించలేదు. వారు తంత్రివర్గం సహాయంతో సుగంధను రాజ్య పదవి నుండి తొలగించి, పదేండ్ల బాలుని తీసుకుని వచ్చి సింహాసనం ఎక్కించారు. ఆ బాలుడి పేరు పార్థుడు. నిర్జితవర్మ కుమారుడు. ఒకప్పుడు ప్రభాకరుడి దుశ్చర్యలకు సహాయపడి, పాపం మూటగట్టుకున్న ఈ తంత్రి వర్గీయులు ఇప్పుడు అతని ప్రియురాలు, కళంకిని అయిన సుగంధను పదవీ భ్రష్టను గావించి ప్రాయశ్చిత్తం చేసుకున్నాం గదా అని సంతుష్టి చెందారు.

సుగంధ ఈ అవమానం సహించలేకపోయింది. రాజధాని నగరం వదలిపెట్టి భోరున ఏడుస్తూ, హుష్కపురానికి వెళ్ళిపోయింది. మరల కొన్ని సంవత్సరాల పిదప ఏకాంగ సైనికులు ఆమెను రాజధానికి తీసుకుని రావడానికి ప్రయత్నించారు గాని, ఆ ప్రయత్నం విఫలమైంది. తంత్రి పదాతిదళం ఏకాంగ సైనికులతో పోరాడి వారిని పరాజితులను కావించారు. పలాయన మంత్రం పఠించడానికి యత్నించిన సుగంధాదేవిని పట్టి తెచ్చి 'నిష్పాలక' అనే విహారాంతరంలో బందీని చేశారు. కొంత కాలానికి ఆమె అక్కడే అసువులు వీడింది. అంతే మరి- దుశ్చరితల చరిత్రలు అలాగే అంతమవుతాయి.

# T. RAPOOR, M.D.

Diplomate American Board of Pediatrics

**PEDIATRICS & ADOLESCENT MEDICINE**

(201) 238-6982
By Appointment

Parlin Center
777 Washington Rd.
Parlin, NJ 08859



# TINT OF GOLD, CO.

**Woodbridge, New Jersey**

(From the family of
Mangalagiri Seetharamaiah
Jewelers
Visakhapatnam, A.P. India)

Offering

CORAL BEADS
CORAL ROSES
JADE LEAVES

Wholesale & Retail Enquiries Welcome
Mail Orders Accepted
Will beat ANY PRICE

**Please call**
**(908) 855-0813**
**Evenings & Weekends**



ITS

## Independent Travel Services

We Handle:

Itinerary Planning
Airline, Hotel, and Cruise Reservations
Special Package Tours, Group and Charter Reservations
International and Domestic Tours
Rail Travel, Corporate Travel, Car Rentals
Airport- Hotel Transportation
Visas and Passports
And Club Med

We Determine The Best Rates According to Client Needs
Personal and Professional Travel Planning
Fully Computerized

We Also Provide Cruise Videos

All Major Charge Cards Accepted

Phone (215) 670-2668

1111 Independence Ct.
West Lawn, PA 19609
Prabha V. Maruvada
Travel Consultant



# MOVIE TIME

42-92 Main ST., FLUSHING, N.Y. 11355

**718 539 2214**

ORIGINAL

TELUGU MOVIES

WE DO CONVERSION:

PAL ↔ NTSC

WITHOUT COLOR DROP

WE CARRY

TAMIL, MALAYALAM & KANNADA
ALSO

WE SHIP BY U.P.S.

## భావనము

ఎటు జూడవలెనో నిన్నెటు వేడవలయునో
నిరుపమలీల తేజ నేనెఱుగలేను
ఎటు బిల్వవలెనో నిన్నెటు గొల్వవలయునో
పరతత్త్వసారమే నెఱుగలేను
ఎటు చూడవలెనో నిన్నెటు గూడవలయునో
పరభక్తలోల నేనెఱుగ లేను
ఏది నీకు బ్రియమౌనో యేదియ ప్రియమౌనో
దురితహార నేనెఱుగలేను
ఏవి కోరదగునో నిన్నేవి కోర
వెంచరాదో సర్వేశ నేనెఱుగలేను
నీటముంచెదో పాలముంచెదో నీదు
మది ఫలాంఛితి పరమేశ! శరణు! శరణు.

చక్షురాదికమైన సకలేంద్రియములలో
జూడ సాధ్యము గాని చోటు వాడు
సకల యోగాభ్యాస సాధనంబుల లోడ
బడయగారానట్టి పదము వాడు
వేదశాస్త్ర పురాణ విజ్ఞాన గరిమలో
బట్ట సాధ్యము గాని పట్టు వాడు
స్నాన సంధ్యా హోమ జపతపాదుల లోడ
నెమక శక్యము గాని నెలవు వాడు
దృశ్యమణగిన మొదటు దెలియువాడు
మూడుగుణముల పను మీద మొనయువాడు
త్రిపుటి నశియింప దానమై తిపురువాడు
విష్ణుడని బుద్ధినెరిగి సేవింత్రు బుధులు.

పరమేశ్వరా, నిన్ను బ్రార్థించువాడ నా
భవబంధముల నెడ బాపుమయ్యా
విశ్వాంతరా, నిన్ను వేడెడువాడ నా
హృదయ కాఠిన్యంబు నదుపుమయ్యా
సర్వసాక్షీ, నమస్కృతములర్పింతు నా
పాపసంతతి రూపుమాపుమయ్యా
సత్యస్వరూప యంజలులు ఘటింతు నా
యజ్ఞాన తిమిరంబు నణపుమయ్యా
విశ్వజనకా ప్రణామమర్పింతు నాదు
చెనటితనమును వేవేగ ద్రెంపుమయ్యా
పరమ కారుణ్యనిధి నమోవాకమిదుదు
సిలుగులను బాపి నన్ను రక్షింపుమయ్యా

(శౌరి మాస పత్రిక నుండి, కృతజ్ఞతలతో

— బంగారు సరోజినీదేవి
EAST HILLS, N.Y.

## బాబోయ్!
## నలభై కోట్లాంధ్రులే!!!

ఆరు కోట్లనే మోయలేక
ఆపసోపాలు పడుతోంది
ఆంధ్రమాత.
ఆశుకవిత్వపు జోరులో
ఆంధ్రుల్ని నలభై కోట్లు చేశారు కిడాంబి
అదిరిపోయిన ఆంధ్రమాత
ఆక్రోశించింది మొయ్యలేను బాబోయ్
అదనపు కోట్లని
అమెరికాలోనే వుంచేయండి అంది.
అది విన్న అమెరికా అన్నది
యూ! నో ప్రాబ్లెమ్
అయితే హావ్ మెర్సీ, నాటిన్ న్యూజెర్సీ!
ఆశుకవి రఘునాథ్
అన్నా! మిలియన్లు, కోట్ల మధ్య
అంకెల గారడీ జరిగిందా?
అని కిసుక్కున నవ్వేరు.
అమ్మయ్య అని నిట్టూర్చింది
అవని భారతి

— యం. యస్. ప్రకాశరావు
బెంగుళూరు, మూ.

(గతనెల లో నేను వ్రాసిన "ఈ రోజు పర్వదినం" చదివిన తరువాత ప్రకాశరావు గారు యిది పంపారు. రావుగారు ప్రప్రథమ ప్రపంచ మహాసభలకు బెంగుళూరు లో సంధాన కర్తగా పని చేశారు .. కి. ర.)







రాజబాబుతో ఓ నిర్మాత "మేం తీయబోయే రెండు చిత్రాలలో మీరుంటారు. మొదటి చిత్రానికి మేమిచ్చే పారితోషికం కన్నా రెండో చిత్రానికి మీకు రెట్టింపు ఇస్తాం ఏమంటారు?" అన్నాడు.

"మంచిదే. అయితే మీ రెండో చిత్రానికి కాల్షీట్లు ఎప్పట్నుంచి కావాలి?" వెంటనే అడిగాడు రాజబాబు.

# రాక్షసుల మీద రీసెర్చి - దసరా వేడుకలు - టి.సావిత్రి, SCARSDALE, NY.

దసరా పండుగలు వస్తున్నాయి అనేసరికల్లా ఏదో ఒక విధమైన ఆలోచన బుర్రలో మెదలడం మొదలెట్టింది. ముందరకు నడవవలసిన జీవిత చక్రం ఒక్క క్షణం సేపు 50 సంవత్సరాల వెనుకకు తిరిగింది. ఆలోచించాను. ఏమిటి, మనకు వచ్చే పండుగలన్నీ ఎవరో ఒక దేవత - ఎవరో ఒక రాక్షసుడిని చంపడం - ఆ ఆనంద సూచకంగా మనం పండుగలు చేసుకోవటం - అసలు ఈ సాంప్రదాయం ఎలా వచ్చింది? రాక్షసులే ఎందుకు చంపబడ్డారు? అసలు ఈ రాక్షసులెవరు? - మరి ఈ వర్గంలో వాడే కదా బలి??? మరి యేదో ఒక నెపంతో దేవతలు బలి వంటి మంచి వాళ్ళను ఎందుకు చంపవలసి వచ్చింది? అని యిలా ఎన్నో ప్రశ్నలు బుర్రలో మెదలడం మొదలెట్టాయి.

రాక్షసులుగా ఎందుకు పిలవబడ్డారు? - రాక్షస కృత్యాలు గల వారు రాక్షసులుగా వివరించేరు అనుకుందాం - శాస్త్ర - సైకాలజీ ప్రకారం ఆలోచిస్తే వారు రాక్షస కృత్యాలు ఎందుకు చేయవలసి వచ్చింది? రాక్షసులు అని ఏదో మనం పేరు చెప్పిన మాత్రాన్నే భయపడేటట్లు వారి రూపురేఖలు వివరిస్తారే - మనలో ఎవరైనా - మన పూర్వీకులైనా రాక్షసుడిని కళ్ళతో చూసిన వారున్నారా? - లేదు - దీని జవాబు ఎవరికీ తెలియదు - మన చింపిరి జుట్టు - ఎర్రటి కళ్ళు - కోర పళ్ళు - పెద్ద నాలుకా ఉండా - అదీ తెలియదు - మరి దేవతలకు అగ్రస్థానం యిస్తూ - కళ్ళు మూసుకుని - చెంపలేసుకుని - ఎవరైనా తెలిసీ తెలియక దేవతల గురించి న్యూనతగా మాట్లాడితే - "తప్పు - కళ్ళుపోతాయి - మహా పాపం కలుగుతుంది" అని చెప్పుకునే భావం - ఆ స్థానం దేవతలకు ఎలా కలిగింది" అని నాలో దేవతల మీద సద్భావం వున్నా రాక్షసుల మీద "అయ్యో! పాపం" అన్న సానుభూతితో కూడిన రీసెర్చ్ మొదలైంది.

కశ్యప బ్రహ్మకు యిద్దరు భార్యలు - "దితి", "అదితి". "దితి" సంతానం దైత్యులు. అదితి సంతానం "ఆదిత్యులు". అయితే యీ రెండు పక్షాల వారు సవతి అన్నదమ్ములన్న మాట! ఈ రెండు పక్షాలూ 'వాసుకిని' త్రాడుగా చేసుకుని మందరగిరి పర్వతాన్ని కవ్వంగా పాల సముద్రమును చిలికిన సంగతి మనకు విదితమే. తత్ఫలితంగా హాలాహలం, లక్ష్మి, చంద్రుడు, కల్పవృక్షము, కామధేనువు, ఐరావతము, కౌస్తుభమణీ, అమృతము పుట్టిన సంగతి కూడా మనకందరకూ తెలిసినదే. పురాణాల్లో చదివినదే. అయితే వీటిని ఎవరెవరూ ఎలా పంచుకున్నారన్నదే చిన్న పిటుకు. విష్ణువు గారికి:-

"పరిత్రాణాయ సాధూనాం వినాశాయచ దుష్కృతాం
ధర్మ సంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే."

అన్న విషయం ఆయనే స్వయంగా చెప్పుకున్నారు. శంకరుడు లాగా అక్కరలేని వరాలిచ్చి ఆయన జేబు ఆయన ఖాళీ చేసుకోడు. అందుకని అందంగా లక్ష్మిని ఎడం ప్రక్క ఎదపై ధరించి, కౌస్తుభమణిని కంఠహారంగా ధరించేరు నిండుగా. - ఇక ఇంద్రుడుగారు, ఐరావతం, కల్పవృక్షము, కామధేనువు తీసుకుని - తన స్వర్గం తోటలో కల్పవృక్షాన్ని నాటుకుని - కామధేనువును మునుల పరిరక్షణలో నుంచి ఐరావతాన్ని అధిరోహించి హాయిగా వున్నారు. వీళ్ళిద్దరూ చాలా తెలివైన దేవతలు. ఇక భోలా శంకరుడికి విషాన్నిచ్చి నీలకంఠుణ్ణి చేశారు. చంద్రుణ్ణి సృష్టికి వదిలేశారు. ఇక్కడికి ఏమి వస్తువు తైపోగా మళ్ళీ అమృతాన్ని దేవతలందరూ ఆస్వాదించేరు.

తలా తోకా చెరో ప్రక్క పట్టుకుని దేవ, దానవులిరుపక్షాలూ సముద్రమథనం చేశారు గదా - మరి వచ్చిన సరుకులలో ఒక్కటైనా దైత్యులకిచ్చేరా? పాపం - అన్యాయమని ఎవరైనా అంటున్నామా? ఇది పక్షపాతమే గదా! అట్టి పరిస్థితుల్లో కడుపు మండి కోపం రావడం ఎవరికైనా సహజమే గదా!

స్వంత అన్నదమ్ములే పిత్రార్జితాలను పంచుకునేటప్పుడు "అదిగో నీకో చిల్లు చెంబు, ఎక్కువ వచ్చింది, నాకు రావాలి - అది నాకిస్తావా - లేకపోతే దాని విలువలో సగం నాకు కట్టుకుంటావా? అని కొట్టుకు ఛస్తారే - మాట్లాడుకోవడం మానేస్తారే! అటువంటప్పుడు ఒకే తండ్రి సంతానమైన సవతి అన్నదమ్ములైన దేవదానవులు ఒకరు ఎక్కువ అనుభవించి, రెండవ వారికి లేకుండా చేయడం న్యాయం గదా! పోనీ ప్రతీకార చర్య ఏమైనా చేద్దామా? అంటే దేవతల బలగమూ ఎక్కువే! వారిలో ఐకమత్యమూ ఎక్కువే! ఎలాగ? వారు రాక్షసులను నెగ్గనిచ్చేవారు కారు గాబోలు. పగటిపూట స్వేచ్ఛగా తిరుగనిచ్చేవారు కాదు గాబోలు. అర్ధరాత్రి లేచి వారి పనులు చేసుకునేందుకు ప్రయత్నించేవారేమో! అంతలోనే వారికి నిశాచరులని పేరు పెట్టేశారు. పగలు ప్రతీకార చర్యలు చేయడానికి వీలు లేక ఏ రాత్రో దేవతలు నిద్రపోతున్నప్పుడే అరికాలు గోకడమో - రక్కడమో - జుట్టు పీకడమో లాంటి పనులు చేయడానికి ప్రయత్నించి వుండవచ్చు. రాక్షసకృత్యాలు గలవారు గనుక రాక్షసులూ అనేశారు.

మరి సమస్య పరిష్కారం ఎలాగ?

అయితే రాక్షసుల్లో కొంతమంది శివుణ్ణి గూర్చి ఘోర తపస్సు చేసి వరాలు పొందేరు. ముందు ఏమి కష్టం వస్తుందో ఆనైనా అనుమానించకుండా - తపః ప్రభావానికి తగిన వరం యిచ్చేవాడు భోలా శంకరుడు. అలాగ వరం పొందిన దైత్యులలో మహిషాసురుడొకడు. "చరాచరముల చేత గానీ, పంచభూతముల వలనగానీ, దేవ, గంధర్వ, యక్ష, కిన్నెరుల చేత గానీ, నర వానరుల చేత గానీ, ఎట్టి జీవుల చేత మరణం లేకుండా శివునితో వరం పొందాడు. దానితో మహా బలవంతుడయిపోయి, దేవతల వలన తన జాతికి కలిగిన అన్యాయానికి ప్రతీకారం తీసుకోవాలన్న భావంతో లోకకంటకుడై మునుల్ని లోకాలను బాధించడం మొదలు పెట్టేడు. దేవతలకు కలిగిన లాభం దానవులకు కూడా కలిగుంటే మనస్తత్వ శాస్త్రం ప్రకారం ఆలోచించి చూస్తే దానవులు ఇలా ప్రవర్తించడానికి అవసరం కలుగక పోయేదేమో అన్నదే మన రీసెర్చిలోని Central Point. ఏదో మార్గంలో దుష్టశిక్షణ చేసి శాంతి భద్రపరచాలి కదా. UNO ఆఫీసులోని అగ్రరాజ్య సమావేశం లాంటిది దేవతల మీటింగు. అందరూ కలిసి కూర్చుని చర్చించి మహిషాసురుడు వరం పొందిన లిస్టులో "కన్యక" (బాల) లేకపోవడం గమనించి ఈ పని కోసం

ఒక్క పార్వతే ఏ ముఖ్యరాలని నిర్ణయించి, సభను ముగించి,- "పార్వతిని కోరేరు!" తమ శక్తులలో కొంత శక్తిని వారందరూ ఆమెకు యిస్తామని స్త్రీ శక్తి అయిన 'పార్వతి' బాలగా అవతార మెత్తి మహిషాసురుని వధించాలని ఆమెను కోరి Resolution Pass చేశారు. ఆమె సరేనని ఒప్పుకోక తప్పలేదు. "చిన్న ఆడ పిల్ల ఏం చేయగలదునన్న" అహంకారం ఉండవచ్చు, మహా బల సంపన్నుడైన మహిషుడు- పాపం.

ఇక్కడొక విచిత్రం మనం గమనించాలి.

సామాన్యంగా లోక కంటకులుగా వున్న స్త్రీలను పురుషులు చంపడం మన పురాణాల లిస్టులో వుంది. శ్రీరాముడు తాటకిని, శ్రీకృష్ణుడు పూతనను. అలాగే అవతారమెత్తి విష్ణువు పురుషుడుగా అనేక రాక్షసులను చంపడం కోకొల్లల కథలు వున్నాయి. అంటే మొగవారు మొగవారిని చంపడం. కాని, యిక్కడ Reverse Gear. ఏమిటంటే స్త్రీ పురుషుణ్ణి చంపింది. నరకాసుర వధలో మూర్ఛపోయిన కృష్ణుడు తేరుకునేదాకా సత్యభామ యుద్ధం నడిపింది. ఇక్కడ పార్వతి ఏకంగా మహిషాసురుని వధించింది. ఈ రెండు ఘట్టాలను కూడా మనం దీపావళి, దసరాలుగా పండుగలు చేసుకుంటున్నాం. రెండూ రాక్షసవధలే.

ఈ మహిషాసుర వధే మన ప్రస్తుత "దసరా వేడుకలు" అనే హేట్టింసుకు నాంది. ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి దశమి దాకా జరిగే ఈ దినాలను దసరా, నవరాత్రులు అంటారు. ఈ తొమ్మిది ముల్లోక కంటకుడైన మహిషాసురుని, పార్వతీ దేవి కన్యక రూపంలో చంపిన రోజులు. అందుకనే పార్వతీదేవిని "మహిషాసుర మర్దని అంటారు. ఈ రోజులు శరదృతువులో రావడం చేత, "శరన్నవరాత్రులు"గా కవులు వర్ణిస్తారు. అటు వేసవి, వర్షాకాలాలు గడచిపోయి, ఎక్కువ చలి వచ్చే కాలానికి నడుమ కాలం అవటం చేత హాయిగా వుంటుంది. వీటిలో చివరి 5 రోజులలో మూలా నక్షత్రం నుండి ప్రారంభించి సరస్వతీ పూజలు చేస్తారు. అమ్మవారికి కుంకుమ పూజలు, అర్చనలు, అష్టోత్తర - సహస్ర నామావళితో పూజలు - అమ్మవారికి అవతారాలు వేయడం - పుష్పాలంకరణలలో కన్నుల పండుగగా ఉంటుంది అమ్మవారు. ఈ అవతారాల్లో ఆశ్వయుజ శుద్ధ పాడ్యమినాడు చేత గిలక ధరిస్తుంది. (గిలక) అంటే ఆంధ్రప్రదేశ్‌లో వెదురుతో చేయబడిన బొంగారంలో ఉండే ఒక వస్తువు . విదియనాడు "ఉయ్యాల" ఎక్కుతుంది. తదియనాడు పుస్తకం పట్టింది. చవితినాడు తపస్సులో నిమగ్నురాలై జపమాల పట్టింది. పంచమినాడు సింహము మీద అధిరోహించింది. షష్ఠినాడు ఆయుధం ధరించింది. (అంటే చేత కత్తి పూనింది.) సప్తమి నాడు ఆ కత్తి వేయి కత్తులై ఉగ్రరూపం ధరించింది - ఘోర యుద్ధానికి సన్నద్ధమైంది. అష్టమి నాడు యుద్ధం చేసింది. ఇదే మనం చేసే దుర్గాష్టమి పండుగ. నవమి నాడు మహిషాసురుణ్ణి చంపింది. అది మనమాచరించే మహర్నవమి. చనిపోయిన వాడు రాక్షసుడైనా 9వ రోజు మంచిది కాదని ప్రత్యక్ష నవమి - (ప్రయాణ నవమి మంచిది కాదని - మన పెద్దలు చెప్తూవుంటారు. అష్టమి కష్టాలని - షష్ఠి కలహమని - (అమ్మవారు ఆయుధం ధరించిన రోజు గదా). ఇలా పెద్దలు నిర్ణయించేరు. ఇందుకే కాబోలు అనిపిస్తుంది. పదవరోజు విజయదశమి. ఇది సాధించిన విజయానికి సూచనగా దేవతలందరు సంతోషించిన రోజు. ప్రజలందరు తమకు పీడ నివారణ అయిందన్న ఆనందంతో పండుగ చేసుకోవడం ఆచరణలోకి వచ్చింది. తిరిగి ఏకాదశి నాడు అమ్మవారు వెండి కవచం (పరికిణీ - గౌను ఆకారంలో) ధరించి "బాల"గా అయి తన రూపాన్ని తాను పొందినదట. ఇది మనం ఆచరించే "దసరా" గూర్చిన పురాణ గాథ.

అమ్మవారికి వేసే అవతార విశేషాలను తిలకించడానికి - కుంకుమ పూజలు చేయించుకోడానికి, హరికథా పురాణ కాలక్షేపాలను వినడానికి, సుదూర ప్రాంతాలనుండి ప్రజలు తండోప తండాలుగా దేవాలయాలకు వచ్చి ఆనందిస్తారు. చిన్న పిల్లలకు నామకరణ, నూతన గృహప్రవేశం, చిన్నపిల్లలకు అక్షరాభ్యాసం వంటివి ఈనాడు చేస్తారు. పాండవులు తమ అజ్ఞాత వాసానంతరం తమ తమ ఆయుధాలను జమ్మిచెట్టు దగ్గరకెళ్ళి తీసుకుని - అజ్ఞాత వాసం పూర్తి అయిందని ప్రకటించిన రోజు విజయదశమినట. అందుకనే కొన్ని ప్రాంతాల్లో జమ్మి చెట్టు క్రిందకు వెళ్ళి - జమ్మి దర్శనం చేసుకొని దాని ఆకులను "బంగారం"- అని తమ మిత్రుల చేతిలో పెట్టి మిత్రులను కలుసుకునే సాంప్రదాయం నేటికీ ఉంది కొన్నిచోట్ల.

వీధి పాఠశాలల్లోని గురువులు - పిల్లల యిండ్లకు వెళుతారు. ఏ రోజు ఏ విద్యార్థి ఇంటికి వెళ్ళబోతున్నారో ముందరే కబురు పంపుతారు. విద్యార్థులు కూడా విల్లంబులు చేత ధరించి గురువుల వెంట పాటలు పాడుతూ తమ తమ స్నేహితుల యిండ్లకు వెడతారు.

"దసరాకు వస్తిమని విసవిసలు పడక
చేతిలో లేదనక ఇవ్వరనకే
ఇరుగు పొరుగుల వారు యిస్తారు సుమ్మీ.
అర్థరూపాయైతే అంటేది లేదు
పావలా అయితేను పట్టేది లేదు.
ముప్పావలా అయితే ముట్టేది లేదు.
హెచ్చు రూపాయలైతే పుచ్చుకుంటాము.
అయ్యవారికి చాలు ఐదు వరహాలు
పిల్లవాండ్లకు చాలు - పప్పు బెల్లాలు." అని పాడు

తూ అందరూ కలిసి ఒక్కసారి - "జయాంది జయభవ- దిగ్విజయీభవ" అని తమ చేతిలో విల్లంబులను పెట్టిన పత్రి పుష్పాలను రప్ మని కొడతారు. పిల్లల మొహంలో ఎంత ఆనందం - ఏదో Thrill వాళ్ళకు ఆ వయస్సులో. రాను రానూ Education System Govt. Take over చేసిన తరువాత యిటు వంటి వీధి బడులు పోయేయి. ఈ ఆనందాలూ, వేడుకలూ పోయేయి. కొన్నిచోట్ల అభ్యంగ స్నానాలు, నూతన వస్త్రధారణ, అతిథి సత్కారం - పిండివంటలతో చక్కగా వేడుకగా జరిపించడం ఉంది. కొన్నిచోట్ల అదీ లోపించింది.

ఇదండీ! రాక్షస సంహారంతో మనం దసరా ఎలాగ ఎందుకు చేసుకుంటున్నాం అనేది 50 సంవత్సరాల కాలగమనం వెనక్కు తిరిగిన క్షణం నేపథ్యంలో నాలో కలిగిన భావాన్ని మీ ముందుంచేను. మీరు ఏ భావాలతో ఏకీభవిస్తారో తెలో అని మీకే వదిలేను.

---

తెలుగు జ్యోతి నింపాలి
మీ యింట సాహిత్య వెలుగులు

# Viswam Financial Services

*Thoga Viswam*

826 Inman Avenue
Edison, NJ 08820

201-396-4860
201-530-9312

25 Mechanic Street
Red Bank, NJ 07701

*Our Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer ) quality **Professional, Financial, Investment and Insurance** Services.

We are associated with the **Northwestern Mutual Life** and a large number of other *Quality* Insurance Carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

*Life Insurance
*Insured Savings Plan
*Disability Income Plan
*Children's Education Plan
*Health Insurance Plan
*Visitors' Medical Insurance

**INVESTMENT PRODUCTS**

*Money Market Funds
*Stocks & Bonds
*Mutual Funds
*Zero Coupon Bonds
*C.Ds

**RETIREMENT PLANS**

*IRA and Keogh Plans
*Pension Plan
*Profit Sharing Plan
*401(k) Plan
**Annuities**
*Funding Options*
- Securities and CDs

- **You can call us with complete confidence that you are getting the best.**
- **Our mission is to enhance the overall financial well-being of our clients.**






**• 22 kt. GOLD SETS**
EXCLUSIVELY DESIGNED
With.
- Precious & Semi Precious Stones
- Ear Rings, Rings, Bangles,
- Bracelets, Pendants, etc.
- Both South & North Indian Designs.

**24 kt. GOLD BANGLES,**
**• CHAINS, COINS etc.**
**• PEARLS • CORAL**
**• JADE • GARNET**
**• CRYSTALS etc.**

**• FASHION JEWELRY SETS**
(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

**CORAL & JADE NOVELTY INC.**
80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154

# తరం - తరం

'స్రవంతి'

సెప్టెంబరు నెల, 2010వ సంవత్సరం, వినాయక చవితి.। నేను అమల పురిటికోసం అమెరికా వచ్చి రెండు నెలలైంది.

స్పందన పుట్టి రెండు వారాలు కాకముందే ఆఫీసు పని మొదలుపెట్టింది మా అమ్మాయి. కనీసం ఓ నెలరోజులైనా విశ్రాంతి తీసుకో అంటే వినలేదు. "అం! నీదంతా చాదస్తం! అన్నిరోజులు శెలవులు మీ కాలంలో ఇచ్చేవాళ్ళేమో. ఇప్పుడన్నిరోజులు పనిమానేయాలంటే కుదరదు....." అని కాలం మారిందని గుర్తు చేసింది. నిజమే! అమల పుట్టిన తర్వాత ఉద్యోగం మానేయమని మా అమ్మ చెబితే వినలేదు నేను "మూడు నెలల ప్రసూతి శెలవు తీసుకున్నా చాలంటూ" ఆఫీసు పని మొదలుపెట్టాను।

సెప్టెంబరు నెల రాకముందు నుంచే వినాయక చవితి పండుగ కోసం ఎదురు చూశాను. అమెరికాలో ఉన్నా అన్నీ దొరుకుతాయి కాబట్టి కూతురు, అల్లుడు, మనవరాలితో పండుగ చేసుకోవచ్చని సంబరంతో ఉన్నాను. పండుగ రేపనగా కూడా మా అమ్మాయి, అల్లుడు కొబ్బరికాయ, అరటి పళ్ళు యింకా పూజకు కావలసిన సామాన్లు కొనే ప్రయత్నాల్లో ఉన్నట్లు లేరు. "ఎంత సేపటికే! పొద్దున లేవగానే మేం స్నానం చేసి సిద్ధమయ్యేలోగా.... కంప్యూటర్ ఆర్డర్‌లో తెప్పించేస్తారేమో ననీ ఊరుకున్నా!

పొద్దున లేచి తలంటుకుని స్పందనకి స్నానం చేయించి పాలుపట్టి, ఉండ్రాళ్ళు తయారుచేసే ప్రయత్నంలో ఉన్నాను. ఈలోగా మా అమ్మాయి అమల నిద్ర లేచి హడావిడిగా తయారయి ఆఫీసుకు వెళ్ళడానికి చెప్పులు వేసుకుంటూ ఉండగా "అదేమిటే అమలా! పూజైనా మొదలవకముందే ఆఫీసుకు సిద్ధం అవుతున్నావు. అల్లుడెలాగూ హాస్పిటల్‌లో నైట్ డ్యూటీ అంటూ రాలేదు. నువ్వైనా లేకుంటే ఎలా? అని నేనడుగుతే "ఒక్క నిముషం అమ్మా" అని అమల కంప్యూటర్ వైపు తిరిగి

"వీడియో"

"యస్. మేమ్" అని కంప్యూటర్ సమాధానం.

ఇవ్వగానే, "తెలుగు"

"యస్, మేమ్"

"వినాయక పూజ"

"యస్. మేమ్"

తర్వాత అమల నావైపు తిరిగి "పూజ ఎన్ని గంటలకు మొదలు పెడదామనుకుంటున్నావమ్మా?" అనడిగింది. నేను 'పది గంటలు' అని చెప్పగానే అమల కంప్యూటర్‌కి "టెన్-స్టార్ట్" అని ఆర్డర్ యిచ్చేసి నావైపు తిరిగి మాస్టర్ కంట్రోల్ పానెల్ నా చేతికిచ్చేసి, "కావాలంటే మాన్యువల్‌గా కూడా కంట్రోల్ చేసుకోవచ్చు! వెళ్తానమ్మా." అంటూ చెయ్యూపేసి వెళ్ళిపోయింది నేను ఆశ్చర్యం నుండి తేరుకోకముందే.

నేను ఉండ్రాళ్ళ ప్రసాదం చేయడం అయిపోయేసరికి వంటింట్లో మాస్టర్ డిస్ప్లే మీద టీవీస్క్రీన్‌లో ఓమూల వినాయకుడి బొమ్మ, గడియారం పదిగంటలు కన్పించాయి! వెంటనే లివింగ్ రూములో టీ.వీ. ముందు సోఫాలో కూర్చున్నా! వినాయక చవితి పూజ ఉన్న కేసెట్టు మొదలయింది. పెళ్ళయిన మొదటి సంవత్సరం అమ్మాయి, అల్లుడూ ఇండియా వచ్చినప్పుడు వినాయకచవితి మాయింట్లో చేసినప్పుడు అల్లుడు కొన్న ప్యాకెట్ సైజు వీడియో కెమెరాలో తీసిన కేసెట్ అది. ఆ కేసెట్‌లో పూజ చేస్తున్న మా ప్రక్కనే ఉన్న టేప్ రికార్డరుని చూడగానే ముప్పై ఏళ్ళ క్రితంకి మనసు పరుగులు తీసింది.

అది 1980లో సెప్టెంబరు నెలలో మేం ఢిల్లీలో ఉన్న రోజులు. ఎప్పుడూ ఢిల్లీ చూడలేదని మా నాన్నగారు, మా పిల్లల్ని చూసినట్లవుతుందని అమ్మ వచ్చారు మా యింటికి. వినాయక చవితి పూజ చేయాలని అమ్మ రెండు రోజుల ముందు నుంచే పూజ సామగ్రి లిస్టు రాసిచ్చి మా వారి చేత సామాన్లని తెప్పించి, పిల్లలకు వినాయక చవితి పూజ ఎందుకు చేయాలో వివరించడం వలన వాళ్ళు కూడా ఉత్సాహంగా ఎదురు చూశారు!

వినాయక చవితి రోజు పొద్దున్న పూజ చేయాల్సిన సమయంలో నేను టేప్ పెట్టి మొదలు పెట్టేసరికి మా అమ్మకు చాలా కోపం వచ్చింది. "ఏమిటే యిది! పుస్తకం తెచ్చాను. అందులోంచి చదువవచ్చుగా.." అంటూ చిట్టుబోయింది నన్ను.

"ఊరుకోమ్మా ఈ ఒక్కసారికి. పుస్తకంలో మనం చదవడమంటే చాలా సేపవుతుంది. ఈ టేప్ అంతా కలిపి అరగంటలో అయిపోతుంది. నేను, మీ అల్లుడు గారూ ఈ రోజు త్వరగా ఆఫీసుకు పోవాలి. ఇప్పుడందరూ ఇలానే టేప్ పెట్టుకొని అన్ని నోములు, వ్రతాలు కూడా చేస్తున్నారు.

నువ్వే చెప్పావుగా బామ్మ, తాతయ్యగారు ఆరోజుల్లో పురోహితుణ్ణి పిలిపించి గాని ఏ పూజా చేసేవారు కాదని. కానీ మా చిన్నప్పుడు అన్ని పూజలూ, నోములు, వ్రతాలు పుస్తకాల్లోంచి కథలు చదివేసి చేసేదానివి కదా. అంటూ తరాల మార్పును గుర్తు చేస్తూ అమ్మని మాట్లాడనివ్వలేదింక! అది తలచుకుని నవ్వుకొని, "ఇది కూడా తరం మార్పేమరి" అంటూ టీ.వీలో వినాయక చవితి చూస్తున్నాను.

ఈలోగా స్పందన నిద్ర లేచి .. తనలో తనే నవ్వుకుంటూ ఆడుకొంటోంది. నవ్వుతున్న స్పందనని చూస్తుంటే నాకేమనిపించిందంటే "స్పందన" తరంలో ఈ వినాయక చవితి ఎలా ఉంటుందో, ఏమౌతుందో! (Laser Technology ఇంకెన్ని మార్పులు తెస్తుందో... నేను చిన్నప్పుడు పుస్తకాల్లో చదివిన యక్షిణుల కథల్లోనే మిగిలిపోతుందేమో!

—o—

UDUPI • UDUPI

# UNDER NEW MANAGEMENT

UDUPI • UDUPI

*GOOD PLACE TO TRY ONCE*

# UDUPI

## Pure Vegetarian Indian Cuisine

**"Authentic" South Indian & North Indian Dishes**
**Prepared By Our Master Chefs**
**Our Quality Is Superb & Food Is Tasty**
**Service Is At Best**

Party Room for 50 persons, Catering Service Available
* 15 Minutes Express Take Out Service *

**********************************************************

**Introductory Offer**
**$5.00 OFF OF OVER $20.00 FOOD BILL**
**With this Coupon only**

**********************************************************

**TANDOORY NORTH INDIAN**
**BUFFET LUNCH**
ALL YOU CAN EAT !!
WEEKDAYS ONLY
**$ 4.95**
*****
NORTH/ SOUTH INDIAN
WEEKEND BRUNCH
**$ 5.95**

**1380 Oak Tree Road**
(Next to Green Farms)
**Iselin/North Edison**
**New Jersey 08830**
**(908) 283-0303**

MasterCard VISA AMERICAN EXPRESS

**OPEN 7 DAYS**
**MON-FRI:**
**Lunch**
11:30 to 2:30 PM
**Dinner:**
5:00 to 10:00 PM
**WEEKENDS**
11:30 to 10:00 PM

UDUPI • UDUPI • UDUPI • UDUPI • UDUPI • UDUPI • UDUPI •

FROM THE PRESIDENT........ September 20, 1991

Dear Members/Guests:

First let me introduce Kalpana Chamarthi whom we selected to replace Srilata Rao Shah for the remaining term of the TFAS Trustees since Srilata moved to Chicago area and resigned from her position. We thank Srilata for her efforts as the Chairperson of Annual Events and Youth Activities Committee. Kalpana has been helping us in our activities and now she will continue her work as a Trustee. She will be coordinating the cultural activities for our Deepavali function on November 9. We have been getting requests for participation in the cultural activities. After we get all requests which are due by October 12, we will review and select items to provide variety and also to give an opportunity to new participants. Obviously it would be a delicate issue to defer some items, but we hope you understand the reasons.

As I mentioned in my last note, September turned out to be busy month with four TFAS events. The meeting with Sri Arudra on September 1 was a success. There were about 35 with literary interests attended and all of them appeared to have enjoyed Sri Arudra's talk and the introductions and the exhibit on his work. Prabha Raghunath started the program with a song written by Sri Arudra. Lakshmi Bulusu and Parvathi Penumarthi talked about his work and Indira Kolli and Bharati Bhavaraju shown an exhibit on his work. Ramamohana Rao Palanki honored Sri Arudra giving him a TFAS memento. Kidambi Raghunath took care of the audio and actively joined others in the discussion of Sri Arudra's literary work.

On September 8, we had the light and devotional music concert by Smt. Vedavathi Prabhakar Rao, accompanied by Smt. Ammula Satyavathi on violin and by Sri Aathmika Narayana Rao on Tabla. We heard a lot about the success of their concert tour in the United States, in particular, the "melody and feeling" of Smt. Vedavathi's music. Sankara Rao Polepalli and Durga Prasad Chalikonda came up with a nice commentary of the program. Ramana Rao Chamarthi, who is visiting from India, gave TFAS mementoes to the artists. We thank Ramakrishna Chalikonda for the hall arrangements, Kidambi Raghunath for audio, Prabha Raghunath and Bharati Bhavaraju for snack and coffee, and Krishna Samala and his friend Danny from Malaysia, Krishna Vemuri, Venkata N. Meka, and K.V. Rao for miscellaneous help.

Again, the attendance was a little disappointing at Smt. Vedavathi's concert. As I explained to TANA, the sponsors of this program, our metropolitan area has become very complex with a large number of programs held each weekend competing with each other. In addition, there are private parties to celebrate birthdays or wedding anniversaries with large gatherings. We ourselves are still trying to figure out the membership interests. Ugadi and Deepavali functions attract 300-400 attendence, but even professional music programs get only 50-60 people. I personally believe that we should have a variety of programs even if some programs such as music attract only a minority of special interest members. The next two programs may belong to this category. September 21 concert is by G.V. Prabhakar accompanied by Mekala Israel on Tabla and Krishnaveni Sastry (TFAS member) on Keyboard. September 29 violin solo is by Kanyakumari accompanied by Rajarao on Mridangam and Nagarajan on Kanjira.

As you know, our term as TFAS trustees will end this year. In later part of October, you will be receiving a form for nominating candidates for the Board of Trustees. This issue of Telugu Jyothi includes our Constitution and By-Laws for your information, particularly regarding the eligibility of a member to be a Trustee. You will be requested to send the nominations by November 15 to the Nominating Committee. If the nominations received are more than nine (9), then you will receive a ballot for your votes by November 30. The ballot should be returned to the Nominating Committee by December 15. The election results will be announced by December 31, 1991.

This may be an opportunity to review the Constitution and By-Laws to identify and propose any amendments they need. You may discuss with one of the Trustees or other members to find if an amendment was previously debated before proposing it formally. Your will find that our Constitution is very broad and ambitious and we hope that the future Trustees will build up on the achievements of their predecessors and make our organization an ideal one in the nation (world?)

Best wishes from the Trustees!

Murty P. Bhavaraju
President




TFAS dues will be increased as follows effective November 15, 1991.

| | current | new |
|---|---|---|
| Life Membership | $125 | $150 |
| Family, per year | 20 | 25 |
| Single, per year | 15 | 20 |
| Student, per year | 10 | 15 |

# CERTIFICATE OF INCORPORATION OF THE TELUGU FINE ARTS SOCIETY

THIS IS TO CERTIFY THAT, there is hereby organized a corporation under and by virtue of N.J.S. 15A:1-1 et seq., the "New Jersey Nonprofit Corporation Act."

ARTICLE I

The name of the corporation is THE TELUGU FINE ARTS SOCIETY, INC.

ARTICLE II

The address of this corporation's initial registered office is 77 Hillcrest Avenue, Morristown, New Jersey, 07960., and the name of this corporation's initial registered agent at such address is Dr. Rama K. Jonnada.

ARTICLE III

The purposes for which this corporation is organized are:

1. To foster, promote and encourage the language of Telugu and literature in the language of Telugu.

2. To promote and encourage arts and cultural activities of Telugu speaking people.

3. To preserve and propagate Telugu cultural heritage amongst future generations by exchange of cultural ambassadors between North America and other countries including India.

4. To foster friendship and understanding between Telugu speaking people and others.

5. To promote intellectual, moral, and social welfare of its members.

6. To conduct and establish classes, lectures, workshops, and demonstrations on literature, language, and arts of Telugu people.

7. To collect and distribute literary work in the language of Telugu and to provide services in the nature of information, publications, conferences on Telugu festivals, and cultural heritage to the children of Telugu speaking people.

8. To receive, administer and disburse gifts and grants of money and property of every kind exclusively to tax exempt charitable, scientific, literary and educational purposes as set forth under section 501 (c) (3) of the Internal Revenue Code of 1954 as amended.

9. To participate in all civic and communal acts for the betterment of the community.

10. To assist any group and/or individual members, who are interested in arranging or organizing local activities consistent with the aims and objectives of this corporation.

11. To do any other act or thing incidental to or connected with the foregoing purposes or in advancement thereof, but not for the pecuniary benefit of its members, trustees, officers or other private persons, except that the corporation shall be authorized and empowered to pay reasonable compensation for services rendered and to make payments distributions in furtherance of the purposes set forth in this article. No substantial part of the activities of the corporation shall be the carrying on of propaganda, or otherwise attempting to influence legislation, and the corporation shall not participate in any political campaign on behalf of any candidate for public office.

ARTICLE IV

1. General Members: All those who are of Eighteen Years (18) of age or over and subscribe to the aims, and objectives of the corporation; and pay the membership dues as set forth in the bylaws of the corporation.

2. Youth Members: All those who are between Six and Eighteen (6-18) years of age shall qualify for membership in the youth club. No youth member shall have a right to vote in the election of trustees or nominating committee.

ARTICLE V

The number of trustees shall neither be less than three (3) nor be more than nine (9). The trustees of the corporation shall be elected in the manner set forth in the bylaws. Each trustee shall be a general member of the corporation during his or her trusteeship.

ARTICLE VI

The first board of trustees of this corporation shall consist of three (3) trustees and the names and address of each person who is to serve as such trustee is

| Name | Address |
|---|---|
| 1. Rama K. Jonnada | 77 Hillcrest Avenue<br>Morristown, NJ 07960 |
| 2. Kondisetty Bharathi | 332 So. Morris Street<br>Randolph, NJ 07801 |
| 3. Akkapeddi Murali Krishna | 40 Whitewood Drive<br>Morris Plains, NJ 07950 |

ARTICLE VII

The name and address of each incorporator is

| Name | Address |
|---|---|
| 1. Rama K. Jonnada | 77 Hillcrest Avenue<br>Morristown, NJ 07960 |
| 2. Kidambi Raghunathan | 1 Woodlake Drive<br>Piscataway, NJ 08854 |

ARTICLE VIII

In the event of dissolution, all of the remaining assets, after paying or making provision for the payment of all the liabilities of the corporation, dispose of all of the assets of the corporation exclusively for the purposes of the corporation in such manner, or to such organizations, organized and operated for purposes similar to the purposes of this corporation as shall at the time qualify as an exempt organization or organizations under section 501 (a) (3) of the Internal Revenue Code of 1954 as amended, as the Board of trustees shall determine.

IN WITNESS WHERE OF, each individual incorporator, each being over the age of eighteen (18) years, has this certificate on the 3rd day of February, A.D. 1984.

(sd) Rama K. Jonnada (sd) Kidambi Raghunathan

---

BY-LAWS
OF
THE TELUGU FINE ARTS SOCIETY, INC.

ARTICLE I: MEMBERSHIP DUES AND FINANCES

1. GENERAL MEMBERS: All those who are eighteen (18) years of age or over and subscribe to the aims and objectives of the corporation; and pay the membership dues.

2. Youth Members: All those who are between six and eighteen (6-18) years of age shall qualify for membership in the youth club. No youth member shall have a right to vote in the election of trustees or nominating committee and other business of the corporation. However, the youth members have a right to vote in the affairs of youth club.

3. Family shall be defined as husband, wife and unmarried children.

4. The amount of the annual dues of Family Membership shall be twenty dollars ($20), Individual Membership shall be fifteen dollars ($15), and the Life Membership for a family shall be one hundred and twenty-five dollars ($125). There shall be an additional initiation fee of two dollars ($2) for all readmission subscriptions.

5. The membership dues are from January 1 to December 31. Membership shall be automatically renewed if the dues be paid within three months after the same shall have become payable. If the dues of any member be not paid within three months of such delinquency, the membership shall automatically terminate on that date without any further notice. The board may provide subsequent reinstatement effective from that date with the charge of additional initiation fee.

6. The term of the trustees and the officers shall be for a period of two years or until their successors have been chosen. The term of the board of trustees and the officers shall begin from the Saturday closest to the 15th day of January and continue for two years and end on a Saturday closest to 14th day of January or the day of oath of office of the succeeding board of trustees.

7. The oath of office shall be administered on the day on which the Sankranthi festival shall be celebrated by the corporation.

8. No officer or director shall receive any salary or compensation from the corporation.

9. If any vacancy shall occur in any office or in the board of trustees, by any reason, the board of trustees shall elect a member of the board of trustees as an officer, and a member of the corporation as a trustee, to fill any such vacancy for the unexpired term of the person whom he or she replaces. If more than five vacancies arise in the board of trustees at any time, new elections for the board of trustees shall be conducted as described in Article V.

10. A trustee shall automatically lose his/her position if he/she does not attend two consecutive meetings of board of trustees in person.

11. The officers shall perform the duties which are usually performed by such officers, or such duties as may be assigned to them from time to time by the board of trustees.

ARTICLE IV: QUALIFICATIONS

Any person who is a general member of the corporation for not less than a year on the 22nd day of October in the year of election shall qualify for the position of a trustee or member of a nominating committee.

ARTICLE V: NOMINATIONS AND ELECTIONS

1. The board of trustees by resolution adopted by a majority of the entire board shall recommend a list of three members as nominating committee from the general members the general body for ratification on the Ugadi day celebration of the election year. In case of vacancy in the nominating committee during the election, the board of trustees shall appoint another member and inform the general body. The members of the nominating committee should be other than the board of trustees.

2. The Secretary shall mail a list of all eligible members to the members of the nominating committee not later than October 22 in the year of election.

3. The nominating committee calls for nomination duly proposed and seconded by the general members of good standing for the board of trustees from the general members by mail by November 15.

6. The funds of the corporation shall be deposited with a bank doing business in the town convenient to the Treasurer of TFAS. Such funds shall be disbursed upon the order of such officers as may be prescribed by the board of trustees.

ARTICLE II: MEETINGS

1. A meeting of general members shall be held annually for the election of the board of trustees, in the event the board of trustees decide to conduct the elections in person and not by mail, and for the transaction of other business.

2. Special meetings of the members, for any purpose or purposes, may be called by the President, or the board of trustees, and shall be called by the President at the request of one-third (1/3) of the general members. The notice for such meetings shall state the purpose or purposes the meeting is being called for. The meeting shall be held with in four (4) weeks from the date of the notice of such request from the general members of the corporation.

3. The board of trustees shall meet not less than four times in any year.

4. Written notice of the annual meeting or any regular meeting shall be given not less than ten (10) days before the date of such meeting to each member entitled to vote at such meeting.

ARTICLE III: BOARD OF TRUSTEES

1. Except as otherwise required by law or provided by these bylaws, the entire control of the corporation and its affairs shall be vested in its board of trustees.

2. The board of trustees of the corporation shall consist of nine (9) trustees elected by the general members of the corporation either in person, or by proxy, or by mail. A proxy is a written letter of authorization by the member stating the nominee for the proxy, dated and duly signed by the member and proxy. It should be written 10 days of the purpose it is called for, and it should reach the President or Secretary 2 days before the purpose. Proxy could only be changed by the presence of the member.

3. The officers of the corporation shall be a President, a Vice President, a Secretary and a Treasurer, who shall be elected from and by the members of the board of trustees.

4. The board of trustees shall at its first meeting or soon after, designate and appoint the remaining trustees as chairpersons of Annual Events, Special Events, Community Affairs, Philanthropic, and Youth Service.

5. There shall be one chairperson for each one of such committees.

4. The ballots will be mailed to the general members by November 30.

5. All the ballots shall be returned to the nominating committee not later than December 15 and the election results shall be announced on or before December 31 in the year of election.

6. The outgoing board of trustees and officers shall make all including finances in consultation with the newly elected until the day of inauguration.

7. In the year of incorporation, the board of trustees are elected by the general body at a scheduled and convenient meeting of the general body.

8. The nomination committee ceases to exist after the oath of office of the succeeding executive committee.

ARTICLE VI: QUORUM OF TRUSTEES

Majority of the board of trustees shall constitute a quorum for the transaction of any business, and the vote of a majority of the board of trustees present at the time of a vote, if a quorum is present at such time, shall be the act of the board of trustees.

ARTICLE VII: QUORUM OF MEMBERS

A majority of the general members of the corporation whether present in person or represented by proxy as defined in Article III.2 of by-laws, shall constitute a quorum for all purposes. The vote of a majority of the general members present at the time of a vote, if quorum is present at such time, shall be the act of the members of the corporation.

ARTICLE VIII: VOTING BY MEMBERS

1. Every general member shall be entitled to one vote on each matter submitted to a vote of members provided that they are in good standing for a period of two months prior to such voting.

2. Husband and wife of a family membership shall be considered as two general members of the corporation. An unmarried child above 18 years of age living with the parents is also a general member.

ARTICLE IX: AMENDMENT TO THE BYLAWS

The board of trustees shall have the power to make, alter and repeal bylaws, but the bylaws made by the board may be altered or repealed by a majority of the general members of the corporation. Any bylaws made by the majority of the general members of the corporation shall not be altered or repealed by the board of trustees.

# కర్మక్షేత్ర వ్యవసాయంలో కర్బన పరమాణువు

"నా కంటికి సంకటమయి
అవతరించిన దేవరవీవు
నల్లని రంగదేల నీ వంటికి
తెల్లని నాకంటికి మచ్చవు"
కంటి కొలకున నలుసును
కంటిరెప్పకసరి బెదరించింది.

కంటినీట కదలిన నలుసు
కంపించి జవాబు పలికింది.
"కర్బనమను జాతినాది
అణువులుగా బణువులుగా
లోకాయతనం నా జాతకం
సృష్ట్యాదిని పద్మభవుని
అనుపాజ్ఞల ననుసరించి
నక్షత్ర కర్మాగారంలో
ఉద్భవించిన పరమాణువుల
పరివర్తనమే నా పరిస్థితి.

హరితమందు భాగమై
పచ్చని ఆకుల కందమై
కిరణ జన్యసంయోగ
ప్రక్రియలకు ప్రాణమై
సూర్యశక్తి భూతలమున
సాగునట్లు వర్తించితి.
ప్రళయాగ్ని జ్వాలలో
బూడిదనై భస్మమునై
నగ్నదేహ కర్బనమునై
అగ్నిదేవత భుగభుగల
చైతన్య ప్రోత్సాహముతో
నింగి నేలకు మధ్య
విహరించి విలపించి
నీటిని నేలకు చేర్చు
వానదేవత స్నేహమంది
సంద్రమున చేరి
పాతాళమున కొరిగి
పేరుకున్న గడ్డనై
భూగర్భపు ముడతల
భూకంపపు ప్రగల్భముల
తాకిడి తో పిడులనలిగి
అగ్నిపర్వత ఉచ్ఛ్వాసల
భగ్నజీవిత వాసనల
మరువలేని మట్టినై
మగ్గి నల్లటి బొగ్గునై
కర్మాగారపు మర్మములెరిగి
పొగచిమ్నీల పొడవులుతడివి
ఆకాశపు వాయువులలిగి
తన్ని పారద్రోలిన నలుసై
నీ కంటికి చేరుకుంటి.

విశ్వమందు అరుదైన
పవిత్రక్షేత్రమిది.
ఆధ్యాత్మిక పరమాత్మము
మనసై నివసించెడు
మస్తిష్కపు అంతర్భాగపు
ప్రవేశ గవాక్షమీవు.
నరుని మెదడు కణముల జేరి
అంతరాత్మ దరిచేరుటయె
నాలో మిగిలిన కోరిక."

నరునికళ్ల నాప్యాయత
ననవరతము కాపాడెడి
కనురెప్పకా కర్బనముపై
కరుణకలిగి కనికరించె.
"జీవాణువుల నిర్మాణానికి
వెన్నెముకలగు బంధువులు
మీ జాతికి నీరాజనం.
జీవకణాల సమృద్ధికి
మీ సంకర్షణ సాలభ్యం
నిరంతర నిత్యాగ్ని హోత్రం
భాగస్వామివై పెరిగి
భగవంతుని చేరుబుద్ధి
మెచ్చదగిన ఇచ్ఛ.
కాంతికిరణమొకటె
ప్రవేశించగలదీ ద్వారం.
మరొక రూపమీ ద్వారం
ప్రవేశించగల మార్గం
నాకు తెలియని రహస్యం.

నరశరీర సారమంత
ఒక కణమున గుప్తమై
తరతరాల విభజనలో
ఈ రూపం పెరిగిందిట.
నరశరీర కణములకు
సారమైన ఆహారమై
ప్రవేశించి ప్రవర్తించు.
నరుల కిష్టమైన భుక్తి
కణములుగా జన్మించుము.
మాతృత్వము నందుకొన్న
నరరూపం నీ కనువు.
పిండోత్పత్తికి పూర్వమె
గర్భాశయమున చేరి
మెదడు పొరల నిర్మాణపు
గడియలలో దరిజేరుము.
నీ అదృష్టము పండిన
నీ ఆశలు నెరవేరును."
కంటినీరు వెల్లువలై
కరుణారస సముద్రమై
కణిక నలుసు కదలి వెడలె.
తరతరాల జీవితాల
కర్మక్షేత్ర వ్యవసాయమె
కర్బనమున కానందం.

— పి.వి.జి...

# DAMA VENKAIAH ASSOCIATES



## TAXES, INSURANCE & PENSION SERVICES

(T.I.P.S)

**140-14 Laburnum Avenue**
**Flushing, NY 11355**

(718) 762-7173, (718) 961-3654
(201) 463-0876

Seminars on Taxes, Insurance & Pension Topics
CALL FOR CONVENIENT LOCATIONS

**COMPARE:** WITH U.S. Life, Metropolitan, Prudential, N.Y. Life, Equitable, MONY, Travelers, John Hancock, etc.

**Level premium (does not go up) cash value insurance**—Insurance offered by Northwestern Mutual Life Insurance Co. Home office: Milwaukee, Wis.

**Rated #1 in Low Cost** by A.M. Best's actual 20 year surrender cost index.

**NOTICE: This is not a Universal life product—we *do not* recommend Universal life products.**

| EOL Plan Age | Insurance Amount | Premium | 10th Year Cash Value* | 20th Year Cash Value* |
|---|---|---|---|---|
| 30 | $100,000 | $ 741 | $ 7,774 | $ 29,951 |
| 35 | 100,000 | 893 | 9,355 | 35,422 |
| 40 | 100,000 | 1,094 | 11,270 | 41,857 |
| 45 | 100,000 | 1,357 | 13,638 | 49,272 |
| 50 | 100,000 | 1,709 | 17,183 | 59,802 |
| 53 | 100,000 | 1,979 | 19,716 | 67,237 |
| 55 | 100,000 | 2,189 | 21,661 | 72,897 |
| 60 | 100,000 | 2,856 | 27,484 | 89,470 |
| 65 | 100,000 | 3,805 | 36,012 | 112,320 |

*Includes dividends which reflect current claim, expense, and investment experience and are not guarantees of future results.

## NEW FIVE PAYMENT PLANS

**Insurance Amount $100,000** ACL Plan

| Age | Premium | Age | Premium |
|---|---|---|---|
| 35 | 1,336 | 50 | 3,120 |
| 40 | 1,750 | 55 | 4,158 |
| 45 | 2,332 | 60 | 5,477 |

**WE HAVE PLANS WITH EVEN LOWER PREMIUMS—CALL FOR RATES**

**If you can find a truly less expensive policy we will refund your premiums. Ask for details.**

**Northwestern Mutual Life®**

The Quiet Company.® Where actions speak louder than words.

# అమెరికాలో.....
## "ఆరుద్ర జన్మదిన అభినందన సభ"

'కవిత కోసమే పుట్టాను
క్రాంతి కోసం కలం పట్టాను' అంటున్న మహాకవి ఆరుద్ర అమెరికా వచ్చారు. వారి జన్మదిన శుభదిన వేడుకలలో తెలుగు కళా సమితి ఆనందంగా పాలు పంచుకున్నదని తెలియజేయడానికి గర్వపడుతున్నాము.

సెప్టెంబరు 1వ తేదీ, 1991 ఆరుద్రగారి జన్మదిన అభినందన సభను ఏర్పాటు చేశాము. హాలుగది అంతా శ్రీ ఆరుద్ర రచించిన గ్రంథములు, రచనలతో అలంకరించాము. ఎంతో మంది అతిథులు వచ్చారు. ముఖ్యంగా శ్రీ పాలంకి రామమోహనశాస్త్రిగారు, ప్రొఫెసర్ వేమూరి వెంకట రామనాథం గారు, శ్రీమతి రామలక్ష్మి గారు, ఆరుద్రగారి కుమార్తె శ్రీమతి త్రివేణి గారు వచ్చారు. అధ్యక్షులు శ్రీ భావరాజు మూర్తిగారు శ్రీ ఆరుద్రను వేదికపైకి ఆహ్వానిస్తూ కార్యక్రమం ప్రారంభించారు.

"రాయినైనా కాకపోతిని రామపాదము సోకగా
బోయనైన కాకపోతిని పుణ్యచరితము పాడగ.."

అని ఆరుద్రగారు రచించిన పాటను శ్రీమతి ప్రభ రఘునాథ్ గారు తన శ్రావ్యకంఠంతో ఆలపించడంతో అభినందన సభ ఆరంభమయినది. శ్రీమతి భారతి భావరాజుగారు అందమైన పుష్పగుచ్ఛమును ఆరుద్రగారికి సమర్పించి సత్కరించారు.

శ్రీమతి సర్వలక్ష్మి బులుసు గారు ఆరుద్రగారి చిన్నతనంలోని ఆసక్తికరమైన కొన్ని సంఘటనలను, తనకు స్వయంగా పరిచయంలో వున్నవి సభాసదులకు తెలియజేశారు. తమ చిన్ననాటి ఆచారవ్యవహారాలు, ఆడవారి స్థితిగతులు కూడా చక్కగా విశ్లేషించారు. ఆరుద్ర ఈనాటి యువకవులకు, రచయితలకు సహాయ సహకారాలు అందించాలని సూచించారు. "నాకు కొత్తదనం అంటే ఎంతో ఇష్టం, పాతలోని మంచిని గ్రహిస్తూ కొత్తదనాన్ని ఆహ్వానించాలి" అన్నారు.

శ్రీమతి పార్వతి ఆరుద్రగారి కవిత్వంలోని కొన్ని అంశాలను చెప్పారు. వారు రచించిన త్వమేవాహమ్ సినీవాలి కావ్యాల్ని సంక్షిప్తంగా విశ్లేషించి, ఇంటింటి పజ్యాలలోని హాస్యరస వ్యంగ్యధోరణిని తెలియజేశారు. కూనలమ్మ పదాలలో ఆరుద్ర మూడు పాదాలలో ముల్లోకాల్ని ఆక్రమించిన వామనుడిగ ప్రశంసించారు.

శ్రీమతి ఇందిర మాట్లాడుతూ "సభలో అలంకరించిన ఆరుద్రగారి గ్రంథములు, రచనల ప్రదర్శన చూసి మాలో అవి చదవాలను ఉత్తేజం కలగాలని మేం కోరుకుంటున్నాము" అంటూ "ఆరుద్ర బహ్నైతూ:

థింక్ ట్యాంక్ ఆరుద్ర
తెలుగు సాహిత్యపు డేటా బ్యాంక్ ఆరుద్ర
టాకింగ్ లైబ్రరీ ఆరుద్ర..." అంటూ చమత్కార

స్ఫురకంగా చక్కని మినీకవితలను చదివి సభ్యులనానందింప జేశారు.

తరువాత ఆరుద్రగారు తన జన్మదిన వేడుకల్ని అమెరికాలో ఇంత 'సందడి'గా ఏర్పాటు చేయడానికి ధన్యవాదాలు తెలుపుతూ తన గురువులైన శ్రీ మల్లాది రామకృష్ణ శాస్త్రి గారిని ప్రస్తుతించారు. "నా చదువంతా' సందేహాలు తీర్చుకోవడంలోనే వుంది. గత ఇరవై ఏండ్లుగా నాట్యశాస్త్రంపై పరిశోధన చేస్తున్నాను. రామకృష్ణ శాస్త్రి గారు నా చేత చదివించే పద్ధతి సరసమైంది. అటువంటి గురువు దొరకడం వలననే నేనింత పరిశోధన చేయగలిగాను. నా సమగ్ర ఆంధ్ర సాహిత్యం రచించడం పూర్తయిన తర్వాత నా లైబ్రరీని సుందరయ్య విజ్ఞాన కేంద్రానికి ఇచ్చేశాను. "రాముడికి సీత ఏమవుతుంది' అనే గ్రంథం వ్రాశాను. ఈ నాడు 'రామ జన్మభూమి' గురించి యుద్ధం జరుగుచున్నది. కానీ, నిజమైన రామకథ ఏమిటి? రాముడెవరు? సీత ఎవరు? ఈ కథ మూల స్వరూప, స్వభావాలేమిటి? అనేవి తెలుసుకుంటే ఈ నాడు భారతదేశంలో ఇంత యుద్ధం జరుగవలసిన అవసరం వుండదు.

మన సంప్రదాయాలను మనం అవహేళన చేయడం కాదు. అవగాహన అవసరం. అది తెలుసుకోవలసిన అవసరం వుంది. భారతంలో ద్రౌపదికి అన్యాయం జరిగిందని మనం అనుకుంటున్నాం. కానీ ఆనాటి సాంఘిక న్యాయమేమిటి? పై వస్త్రములను తీసి క్రింద పెట్టాలి ఆనాటి బానిసల విధి, కర్తవ్యం. అదే ఆనాడూ జరిగింది. పచ్చి మాంసం నుండి పంచభక్ష్య పరమాన్నాల వరకు మన సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు ఎలా మారుతూ వచ్చాయి? ఇవన్నీ [illegible] చూసి, పరిశీలించి తెలుసుకోవాలి. నా కావ్యాలు పరిశోధనలు దేశానికి, ప్రజలకు ఎలా ఉపయోగపడుతున్నది అనేది విద్యార్థులు చెప్పవలసిన విషయం. ఈ నాడు నా దగ్గర వివిధ యూనివర్శిటీల నుండి విద్యార్థులు వచ్చి రీసెర్చి చేస్తున్నారు. నా మీద లగడపాటి సంగయ్య రీసెర్చి చేసి డాక్టరేటు పట్టా పుచ్చుకున్నాడు. డా॥ నరసింహారావు గారు కూడా రీసెర్చి చేశారు — అని ప్రసంగించారు. తాను రచించిన సినిమా పాటల గురించిన చక్కని విషయాలు కూడా తెలియజేశారు.

తరువాత ఆరుద్రగారికి మెమెంటో ఇచ్చి సత్కరించారు.

అల్పాహార విందు సమయంలో శ్రీ లక్ష్మణ్, శ్రీమతి కల్పన, శ్రీమతి పార్వతి ఆరుద్ర రచించిన పాటలను పాడారు.

తరువాత కొద్దిసేపు సభ్యులు సాహిత్యంలో అడిగిన ప్రశ్నలకు ఆరుద్రగారు సమర్థవంతంగా సమాధానాలు ఇచ్చారు.

శ్రీమతి ప్రభ రఘునాథ్ అన్నమాచార్యుల కీర్తన వీనుల విందుగా గానం చేయడంతో కార్యక్రమం ముగిసింది.

శ్రీ భావరాజు మూర్తిగారు వందన సమర్పణలో, ఆరుద్ర గారికి, రామలక్ష్మి గారికి, సభను జయప్రదం చేసిన సభ్యులకు కృతజ్ఞతలను తెలియజేశారు.

— కూర్పు, రచన: పార్వతి
PASSAIC, NJ.

---

**WHO WINS THE GAME**
by Roman Gupta, age 13

On the field of battle
almost as a game
people used as pawns
for reasons still unknown.
Greed, hate and fear
fuel the fire of war
fuel the fire that burns
in each and every one.

Innocence looses
to the burning fire,
The fire that burns in all of us
and that which burns us out
The black and cold envelopes me
and the winner of the game
is not the fire
and not the enemy
the winner of the game
is death.

# "మన వాళ్ళుత్త్రి..."

## డాక్టర్ కర్రి శివాజీ



"ప్లీజ్ కమిన్ పట్టాభీ!"
కారు విండోలోంచి తల బయటకు పెట్టి ఆహ్వానించాడు అమరేంద్ర. పట్టాభి కారు ముందునుంచి నడచి వెళ్ళి అమరేంద్ర పక్కనకూర్చుంటూ చెప్పాడు–

"థాంక్స్!"

కారు చిన్న కుదుపుతో ముందుకు కదిలింది.

"మీ రిసెర్చి ఎంతవరకూవచ్చింది?" అమరేంద్ర అడిగాడు.

పట్టాభి మొహం మీద చిన్న నవ్వు వెలిసింది.

"పూర్తి కావొచ్చింది. ఇంకా రెండు నెలలు అంతే"

కారుని ట్రాఫిక్ సిగ్నల్ దగ్గర ఆపుతూ అడిగాడు అమరేంద్ర–

"మీరు గ్రేడ్ టు సైంటిస్టుగా ఎంత అందుకుంటున్నారు?"

"రెండు వేల అయిదువందల వరకూ!" కారు కదుల్తూ మలుపు తీసుకుంది.

"పట్టాభీ ఎన్నాళ్ళీ జీవితం! మీకెప్పుడూ అన్పించలేదూ నేనూ సంపాదించాలి. అందరి లాగే నేనూలైఫ్‌ని ఎంజాయ్ చెయ్యాలి'అని! మీకొచ్చే జీతంతో ఈ సిటీలో ఈ అత్తెసరు బ్రతుకు మీకెప్పుడూ రోత కల్గించలేదా?"

పట్టాభికి 'మోపెడ్ కొనుక్కుంటాను డాడీ' అని కూతురు అడిగినప్పుడు, తను తప్పించుకోవడానికి కష్టపడిన సంఘటన గుర్తొచ్చింది.

"వీడేమిటా నన్నిలా కార్లో కూర్చోపెట్టి నీతులు చెబుతున్నాడు అనుకోవద్దు. ఒక్కసారి ఆలోచించండి. నేను మీకంటె చిన్నవాడిని. మీ అంతే చదువుకున్నాను కానీ నాకొక కారు, ఓ బంగాళా, ఓ అందమైన జీవితం ఉన్నాయి. మీరు ఇన్నాళ్ళు ఇక్కడ సైంటిస్టుగా ఉండి ఏం సాధించగలిగారు... గౌరవం తప్ప. వీళ్ళెవరూ రిటైర్ అయిన తర్వాత మీ మొహం చూడరు, మీకు స్టేట్స్‌లో ఎన్నో యూనివర్శిటీలు ప్రొఫెసర్‌షిప్ ఆఫర్ చేస్తున్నాయి. గల్ఫ్ దేశాలన్నీ మీ సర్వీసెస్ కోసం కాచుకొని ఉన్నాయి.... ఎందుకీ లైఫ్ పట్టాభీ, మిమ్మల్ని గుర్తించని దేశాన్ని పట్టుకొని మీరు మాత్రం ఎందుకు పాకులాడటం?"

"అమరేంద్ర! కారాపుతారా!" పట్టాభి నెమ్మదిగా అన్నాడు.

"థాంక్స్ ఫర్ యువర్ సజెషన్స్! నేనేమిటో, నాకేమిటి కావాలో నాకు బాగా తెలుసు. నేనేదీ ప్రతిఫలం ఆశించి చెయ్యలేదు. నా వంతుగా నా దేశానికి ఏదో ఒకటి ఇవ్వాలని అంతే..... నా రిసెర్చి పూర్తయి ఆ రెండు పైసల టాబ్లెట్ మార్కెట్‌లోకి విడుదలయితే కొన్ని కోట్ల రూపాయలు ప్రభుత్వానికి ఆదా అవుతాయి. మరి అదంతా నా దేశానికి నేను సంపాదించి పెట్టినట్లే కదా! నా మాటలు మీకు నవ్వు కల్గించొచ్చు - ఎవడి పిచ్చి వాడికానందం, కానివ్వండి. రేపట్నుంచి దయచేసి బస్టాండులో నా కోసం కారాపకండి. నా కాన్షస్‌ని అదే అంతరాత్మ అంటారు కదా, దాన్ని కొద్దిగా నైనా నొప్పించడం నా కిష్టం ఉండదు!"

"నా మాటలు తప్పుగా అనిపిస్తే క్షమించండి. విష్‌యూ ఎవ్రీ సక్సెస్ పట్టాభీ!" మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు చెప్పాడు అమరేంద్ర.

* * * *

"ఎస్ ఫైనాన్షియల్ సెక్రటరీ నిశాంత్ ముఖర్జీ స్పీకింగ్"

"గుడ్మార్నింగ్ సర్! నేను నిరోధ్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్‌ని మాట్లాడుతున్నాను"..... ప్రొఫెసర్ పట్టాభి సీతారామ శాస్త్రి చేస్తున్న రీసెర్చి గురించి విన్నారా?"

"ప్రొద్దునే ఆ విషయం ఎందుకండీ"

వాళ్ళ సంభాషణ స్వచ్ఛమైన ఇంగ్లీషులో సాగుతోంది.

"అతనిరీసెర్చి ఫలవంతమయితేమా కండోమ్స్ కంపెనీలన్నీ శాశ్వతంగా మూసెయ్యాలి."

"వ్వాట్!!"

"అవును, సెక్సు చివరి దశలో వీర్యంతో పాటు కొద్దిగా మూత్రం విడుదలయ్యేందుకు అతి చవకలో టాబ్లెట్ రూపొందించబోతున్నాడు పట్టాభి. మూత్రంతో కల్సిన తర్వాత వీర్య కణాలన్నీ చచ్చిపోతాయి, ఇక ప్రజలకి కుటుంబ నియంత్రణ కోసం నిరోధ్ లాంటి తొడుగుల అవసరమే ఉండదు!"

నిశాంత్ ముఖర్జీ కొద్ది నిముషాలు మౌనంగా ఉండి తర్వాత ఫోను పెట్టేసాడు. ప్రభుత్వానికి మిగిలిపో బోయే కోట్ల రూపాయల గురించి ఆలోచించడం లేదతడు. అటువంటి కంపెనీలు ఇంకా అయిదు ఉన్నాయి, అవి మూతపడితే

# ప్రేమించే వయసు

స్కూలుకి బయలుదేరిన సుకన్య, దొడ్లోని గులాబీలని కొమ్మతో సహా కోసి ఆ నాలుగిటిని గుత్తిగా కలిపి రబ్బర్ బేండ్ వేసింది. అందంగా వుండడానికి వాటికి అటు, ఇటు ఫెరన్ ఆకులని వుంచింది.

"ఇవెక్కడికమ్మా?" అడిగాడు సుకన్య తండ్రి స్కూటర్ స్టాండ్ తీస్తూ, కూతురు చేతిలోని ఆ మిని బొకేని చూసి.

"మా మేథ్స్ టీచర్‌కి డేడీ."

"ఇవాళ్ళ ఆయన పుట్టిన రోజా?" అడిగాడాయన.

"కాదు. బాగా చెప్తారు లెక్కలు."

తండ్రి స్టార్ట్ చేయగానే స్కూటర్ ఎక్కి కూర్చుంది సుకన్య. అయిదు నిముషాల్లో ఆమెని స్కూల్ దగ్గర దింపి తన ఆఫీస్‌కి వెళ్ళిపోయాడాయన. సుకన్య సరాసరి స్టాఫ్ రూమ్‌లోకి వెళ్ళింది. మేథ్స్ టీచర్ ఇంకా రాలేదు. గుమ్మం దగ్గరే ఓపికగా ఆయన కోసం ఎదురుచూడసాగింది.

సుకన్య వయసు పదహారు. బాబ్డ్ హెయిర్. గుండ్రటి మొహం. తెల్లటి వళ్ళు. చూడడానికి పదిహేడేళ్ళ అమ్మాయిలా వుంటుంది. స్కూల్ యూనిఫాంలో ఎంతో అందంగా వుంది సుకన్య.

దూరం నించే మేథ్స్ టీచర్‌ని చూసిన సుకన్యలో కొద్దిగా భయం, కొద్దిగా ఎక్సయిట్‌మెంట్. ఆయన దూరం నించే సుకన్యని చూసి చిన్నగా నవ్వాడు. దగ్గరకి వచ్చాక అడిగాడు—

"థర్డ్ బెల్ కొట్టారు. ఇంకా క్లాసుకి వెళ్ళలేదా?" అని.

"లేదండీ. మీకీ బొకే ఇద్దామని ఆగాను."

"థాంక్స్" చెప్పాడాయన దాన్నందుకుని.

"మీ కోసం స్వయంగా చేసానండీ" ఉత్సాహంగా చూస్తూ చెప్పింది సుకన్య.

"అయితే డబుల్ థాంక్స్. ఎల్లో రోజ్ ఎంతో బావుంది" చెప్పాడాయన.

సుకన్య తన క్లాస్‌కి వెళ్ళిపోయింది. టీచర్‌తో చెప్పి తన పేరు ఎదుట ప్రజెంట్ వేయించుకుంది. తర్వాతి పీరియడ్ మేథ్స్.

ఆయన రాబోయే ముందు అంతా కొత్త టీచర్ గురించి మాట్లాడుకున్నారు.

"లెక్కలు భలే బాగా చెప్తారు ఈ సర్."

"ఎంత బావుంటాడో."

"ఎప్పుడూ నవ్వుతూంటాడు.'

"వాటిల్లో బావుంటాడని తెలుసేమో, ఎప్పుడూ టక్ చేసుకుంటాడు."

"ఆయనకి పెళ్ళి అయిందా?" అడిగింది సుకన్య.

"లేదు. బ్రహ్మచారి. అందుకే అంత ఖరీదైన షూస్, వాచ్, బట్టలు కొన గలిగాడు" నవ్వింది సుకన్య పక్కన కూర్చున్న అమ్మాయి.

'అతనికి పెళ్ళయిందా?' అని సుకన్య ఆ వారంలో అడగడం అది నాలుగవసారి. ముగ్గురమ్మాయిల్ని అడిగింది. అంతా కాలేదని సమాధానం చెప్పారు.

మేథ్స్ టీచర్ టెక్స్ట్‌బుక్ తెరిచి పాఠం చెప్పసాగాడు. ఎంతో శ్రావ్యంగా చెప్తున్న ఆ పాఠాన్ని మైమరిచి విన్నది సుకన్య.

మర్నాడు వుదయం సుకన్య గిఫ్ట్ రేపర్ చుట్టిన ఓ సీసాని స్టాఫ్ రూం లోని మేథ్స్ టీచర్‌కి ఇచ్చింది.

"ఏమిటిది?" అడిగాడు అతను.

"నేరుశెనగ పప్పు పాకం పట్టాను సార్. మీ కోసం నేనే స్వయంగా చేయించాను మా నానమ్మచేత. ఆవిడ బాగా చేస్తుంది."

"దేనికి ఆవిడ్ని శ్రమ పెట్టావ్ పాపం?"

"శ్రమేం లేదు సార్. నిజానికది ప్లెషర్."

మేథ్స్ టీచర్ చిన్నగా నవ్వి చెప్పాడు—

"థాంక్ యూ సోమచ్."

కొద్ది క్షణాలు ఏదో ఆలోచించాడతను. వెళ్తున్న సుకన్యని పిలిచి అడిగాడు—

"నీ పేరు?"

"సుకన్య సర్."

"గుడ్. రేపు ఆదివారంగా. ఇద్దరం కలిసి లంచ్ తీసుకుందామా? స్కూల్ యూనిఫాంలో కాక మామూలు బట్టల్లో నువ్వు బావుంటావని పందెం?"

"అలాగే సర్" చెప్పింది ఆనందంగా.

"భాస్కర్ పేలస్‌లో రొటేటింగ్ రెస్టారెంట్ వుంది. అక్కడ కలుద్దామా? పన్నెండున్నరకి."

"యస్ సర్" చెప్పింది ఎక్సైటింగ్‌గా.

సుకన్య వెళ్ళాక చిన్నగా నవ్వుకున్నాడు. మర్నాడు సుకన్య స్కూల్ యూనిఫాం వేసుకోవాల్సిన అవసరం లేదు. ఎర్ర పట్టు పరికిణీ, పల్ల ఓణి వేసుకుని చెవులకి జూకాలు పెట్టుకుంది. శనివారం రాత్రే చేతి వేళ్ళకి గోరింటాకు పెట్టుకుంది.

పన్నెండున్నరకి భాస్కర్ పేలస్ హోటల్‌లోని లిఫ్ట్ దిగి గుండ్రంగా గంటన్నర చుట్టూ తిరిగే ఆ రెస్ట్‌రెంట్‌లోకి అడుగుపెట్టింది.

"ఇక్కడ" పిలిచాడు మేథ్స్ టీచర్.

అతని పక్కన కూర్చుని వున్న ఇరవై రెండేళ్ళ అమ్మాయిని చూసి పులిక్కిపడింది సుకన్య. సుకన్యని పరిచయం చేయగానే షేక్‌హేండ్ ఇచ్చి చెప్పిందామె మేథ్స్ టీచర్‌తో—

"నువ్వు చెప్పినట్లు అందంగానే వుంది నాకన్నా."

సుకన్య సిగ్గుపడింది.

"వరంగల్‌లో ఎం.బి.బి.ఎస్. చదువుతోంది. పేరు పరిమళ. నా ఫియాన్సీ... ఐ మీన్ వచ్చే మేలో మా ఇద్దరి వివాహం జరగబోతోంది" చెప్పాడు అతను.

భోజనం ఎంతో బావుంది. కాని నాలుగైదుసార్లు కొరపోయింది సుకన్యకి. ఐస్‌క్రీం తిన్నాక చెప్పింది ఆ అమ్మాయి సుకన్యతో నవ్వి—

"నేరుశెనగ పట్టీ ఇచ్చావుగా. అది ఎంత బావుందో! ఇతనికి అది సయించదు. నాకే ఇచ్చాడు వుదయం. ప్రతి ఆదివారం వస్తుంటాను. ఇతన్ని వారానికోసారయినా చూడకుండా వుండలేను."

సుకన్య కూడా మర్యాద కోసం నవ్వింది. మేథ్స్ టీచర్ బిల్ పే చేసాడు.

కిందకి వచ్చాక 'గుడ్ బై'లు అయాక మేథ్స్ టీచర్ వెనకాల పిలియన్ సీట్‌లో కూర్చుంది ఆమె.

"అలాక్కాదు. అతుక్కున్నట్లు కూర్చో" చెప్పాడు అతను రహస్యంగా.

సుకన్య ఇంటికి నడిచి వెళ్ళిపోయింది. వరంగల్ వెళ్ళే రైలు ఎక్కాక, తనకి సెండాఫ్ ఇవ్వడానికి వచ్చిన అతనితో చెప్పింది అతని కాబోయే భార్య—

"లవ్ సిక్ టీనేజర్‌కి మగ టీచర్ల మీద వుండే ఇన్‌ఫేట్యేవేషన్‌ని మొదట్లోనే తగ్గించడం మంచిది అన్న నీ మాట కరెక్టే. ఆ అమ్మాయి నా గురించి తెలిక ముందు నీవైపు ఎంత ఆరాధనగా చూస్తూ వచ్చిందో. నా పరిచయం అయాక మొహం ఎలా వెలా తెలాపోయిందో!"

"అందుకే మనం త్వరగా పెళ్ళి చేసుకోవాలోయ్!" అందంగా నవ్వాడు మేథ్స్ టీచర్ రైలు కదులుతూండగా.

మల్లాది వెంకట కృష్ణమూర్తి

---

వాళ్ళు ప్రతి ఏటా బహుమతుల రూపేణా తనకి సమర్పించుకొనే లక్షల రూపాయల నష్టం గురించి కూడా 'పెద్దగా' ఆలోచించడం లేదు. తన తమ్ముడు "ప్రదీప్ ముఖర్జీ"ఇదే విషయం మీద ఇలాంటి డ్రగ్ రూపొందించడం మీద చేస్తున్న రీసెర్చ్ గురించి ఆలోచిస్తున్నాడు. తను కనుక్కోవాలనుకున్న మందుని తన కంటె ముందుగా–ఆఫ్టరాల్ ఓ తెలుగువాడు–రూపొందిస్తే తన తమ్ముడి మొహంలో ద్యోతకమయ్యే నిరాశ, నిరుత్సాహం గురించి ఆలోచిస్తున్నాడు.. ముఖ్యంగా ఓ తెలుగువాడికి దక్కబోయే అపార గౌరవం గురించి ఆలోచిస్తున్నాడు.

బస్టాండులో నిల్చొని కారాపమని చెయ్యూపుతున్న పట్టాభిని చూసి ఆశ్చర్యపోయాడు అమరేంద్ర.

"నేను వచ్చేవారం స్టేట్స్ వెళ్ళిపోతున్నాను" కార్లో కూర్చుంటూ చెప్పాడు పట్టాభి.

అమరేంద్ర నిర్ఘాంతపోయాడు.

"జోక్ చేస్తున్నారా?"

"కాదు, సీరియస్‌గానే చెప్తున్నాను అమరేంద్రా! ఈ ప్రజలు నన్ను గుర్తించలేదే, ఈ ప్రభుత్వం నన్ను పట్టించుకోలేదే అని నేనెప్పుడూ బాధ పడలేదు. ఎందుకంటే నా కాన్షస్‌కి నేను రాజుని. నా స్వంత ప్రపంచంలో నా కంత గుర్తింపు ఉంది, అందుకే నాకంత గర్వం కూడా. నా ఉనికిని నేనే ప్రశ్నించుకునే స్థితిలో తీసుకున్న నిర్ణయమిది..... నన్ను నేను మర్చిపోకుండా ఉండటానికి ఈ పరుగు తప్పలేదు. నా రిసెర్చికి ఫండ్స్ ఆపెయ్యమని, ఇంతవరకూ నేను చేసిన రిసెర్చ్ రిపోర్టులు ప్రభుత్వానికి సమర్పించి నన్ను సెలవలో వెళ్ళిపొమ్మని ఆదేశాలు వచ్చాయి..... కోర్టులో కేసు వేస్తే గెలుస్తాను–ఓ సంవత్సరం పోయిన తర్వాత! అప్పటికి సీతారామ శాస్త్రి బతికే ఉంటాడు గానీ ప్రొఫెసర్ పట్టాభి చచ్చిపోతాడు!"

కంఠంలో జీరని దాచుకోవడానికి విశ్వ ప్రయత్నం చేస్తూ నవ్వాడు.

"ఎందుకో కారణం తెల్సిందా"

"ఆ స్థంభం దగ్గరాపెయ్యండి, అక్కడ చిన్న పనుంది. తెలుగువాడిని కదా–హఠాత్తుగా నా కంతటి గౌరవం వచ్చేస్తే ఆ ఆనందంతో గుండాగి చచ్చిపోతానని భయపడుంటారు. ప్చ్! పాపం తెలుగువాడు....కొన్ని బహిరంగ రహస్యాలు మనసులో దాచుకుంటేనే మంచిది, బయటకు చెప్పుకుంటే......"

పట్టాభి వాక్యం పూర్తి చెయ్యకుండానే కారు దిగి జనంలో కల్సిపోయాడు. అతడికి తెలుసు ఇంకో క్షణం గడిస్తే అంతవరకూ బలవంతంగా ఆపుకున్న ఉద్వేగం కనురెప్పలని తడిచేసి వదుల్తుందని.

## LAKSHMI PALACE

**********************************

HOUSE OF QUALITY PRODUCTS
103 ROUTE 46 WEST, FAIRFIELD, NJ 07006
NEAR THE PARKING LOT OF DISCOUNT LIQUOR

- ★ SAREES
- ★ GROCERIES
- ★ COSTUME JEWELREY & SEMI-PRECIOUS STONES
- ★ 110 / 220 VOLTS SMALL APPLIANCES

VIDEO MOVIE RENTAL IN HINDI, TELUGU, TAMIL,MALAYALAM, KANNADA, PUNJABI, GUJRATI & BENGALI

VIDEO RENTAL OF MOVIES BY MAIL

24 kt GOLD BARS, BANGLES, COINS & CHAINS

HOURS: WEEKDAYS 5 - 8 P.M., SAT. 12 - 6 P.M.
SUN. 12 - 5 P.M

(201) 227-3564



## Livingston Pediatrics

(Limited to infants, children & adolescents)

RAMALAKSHMI YERRAMILLI M.D.

******************************************
VISIT OUR NEW OFFICE IN EAST BRUNSWICK, NJ
******************************************

BY APPOINTMENT

| | |
|---|---|
| 345 LIVINGSTON AVE.<br>NEW BRUNSIWCK<br>NJ 08901 | 85 BRUNSWICK WOOD DR.<br>EAST BRUNSWICK<br>NJ 08816 |
| (201) 246-7171 | (201) 238-6644 |

WEEKEND AND EVENING HOURS AVAILABLE



YOUR INDIAN LIAISON
ASSIGN US, WE DO IT BETTER

## PACIFIC CONTRACTS, INC

* Imports/Exports
* Offshore Manufacturing
* Offshore Film Production

Parsippany Plaza Offices
239 New Road, Unit C-3
Parsippany, NJ 07054

Tel: (201) 808-3323, Fax: (201) 808-7016
Tlx: 7101104027

**Srinivas Polavarapu**



## KAMALA ENTERPRISES

INDIAN GROCERY STORE

(ROUTE 27)
251 FRENCH STREET
NEW BRUNSWICK, N.J.
08901

(201) 246-8262

Y.S. MURTHY

*Full line of Indo-Pak & West Indies Grocer
*Jewelry (Semi-Precious Stones, Crystals etc
*Sarees, *Video Movies, Telugu, Tamil, Hindi
Malayalam, English - Rent from $1.00 a day
*Fresh Vegetables every week including

$$ CHECK SALE PRICES ON SELECTED ITEMS $$

OPEN SEVEN DAYS A WEEK
RAIN OR SHINE
STORE HOURS:
8:00 A.M. TO 8:30 P.M.

**MATRIMONIALS:**

**M91082303:** Andhra Engineer, 45 yrs. Divorced Vegetarian, Looking for tall, slim and attractive lady. Please write to the following address.

**M91102401:** Sister invites correspondence for her handsome 28 yr. old brother, Andhra, Engineer, well placed in a corporation and settled in U.S. Please write with biodata and photo, to Vasu Tadikonda, 6 Lynnfield Dr. Morristown, NJ 07960

**F91092902:** Parents invite from Doctors/Ph.D's/Professional for Andhra Brahmin Girl, 26 yrs., 5'4". Reply with Biodata and returnable photo to the address below.

**F9109302:** Parents invite alliance for a Kamma Doctor with recent green card from Professional/Doctor Bridegrooms around 27-31 years for immediate marriage. Please send photo along with telephone number and details to RAO, 5200 Anthony Wayne Drive, Apt #1102, Detroit, MI 48202.

**F9109312:** Vysya parents invite correspondence from South Indian Medical Doctors (25-28 yrs.) for their daughter, Ivy League School educated, MD (graduating in 1992), 24 yrs. 5'4", slim, interested in Indian Culture. Please contact (908) 264-7422.

**F9110321:** Andhra Brahmin parents seek alliance from Brahmin professional boys, 23-27 for their 22 year old US raised Engineer daughter, 5'4". Interests include performing arts and outdoor sports. Pl. reply to the following address.

******************************

Matrimonial enquiries & Info. TFAS-MS, 1 Woodlake Drive, Piscataway, NJ 08854. When responding to this address, please send us the particulars of the respondent so that we can forward to the advertiser. **Please note that neither TFAS, Telugu Jyothi nor any of its members are responsible for any consequences arising out of this column.**

******************************

---

For Members of TFAS of good standing, the matrimonial ad will appear for three consecutive times free of charge. If they would like to continue the ad for three times in a batch (any number of batches allowed) a written request has to be made. This is only to avoid repetition for a longer period of time. For non-members, the ad donation is $5/per insert.

******************************

**Coding: 1st ltr. M or F. Next two digits: Year, Next two digits: Month in which the ad appeared first. Next two digits: Serial Number, Next digit: No. of times appeared.**

******************************

## తెలుగు పలుకులు

మా అమ్మ పలుకులు తెలుగు పలుకులు
ఆ తెలుగు పలుకులే తేట పలుకులు.
చిన్నారి పలుకులు తీపి పలుకులు
రాముని పలుకులే మంచి పలుకులు
మా పలుకులు మిత్రుని పలుకులు
అందరి పలుకులే అందమైన పలుకులు
పలకండి, పలకండి,
తియ్యని తెలుగు పలుకులు

– చలపతి మానికొండ
FLUSHING, NY





and no investment opportunities such as these, for NRIs.

Bank of Baroda offers you various investment opportunities with HIGH RETURNS and SECURITY.

**FCNR Accounts**

1. Deposit can be kept in currency of your choice i.e. US $, UK £, DM, Jap ¥
2. Deposit will be free from fluctuations in the rate of exchange.

**NRE Accounts**

1. Interest rate up to 13% p.a. for deposits depending upon the period of deposit.
2. Various schemes available to suit individual needs.

• *Loan/Overdraft facility can be availed of • Tax benefits available • No ceiling on investment amount • Deposit/Interest fully repatriable.

Bank of Baroda also offers portfolio management services to enable NRI's to make investments in India.

For further details please contact:

**Bank of Baroda**
(A Government of India Undertaking)
1 Park Avenue, New York, N.Y. 10016 U.S.A. Tel. No. 212-578-4550

# పునరావృత్తం

ఆ రోజు లీలామహల్లో మంచి ఇంగ్లీషు సినిమా. టిక్కెట్లు దొరకడం మహా కష్టంగా కనిపించింది. క్యూ మాత్రం హనుమంతుని తోకలా వుంది. సెకండ్ షో సినిమా చూసిన తర్వాత, రామారావు కోణార్క్‌లో హైద్రాబాద్ వెళ్లాలి. చుట్టు పట్ల బోలెడన్ని సినిమాలున్నాయి కానీ, తెలుగు సినిమాలు దొరకడం మరీ కష్టం. మేనేజరు చెట్టిగారు కనపడలేదు. చెట్టి గారుంటే ఒక్క టిక్కెట్టేమిటి- ఎన్ని టిక్కెట్లయినా దొరుకుతాయి. ఎందుకంటే వారిద్దరూ ఫ్రెండ్సు కాబట్టి. క్యూలో నుంచున్న వాళ్లని కొందరు బతిమలాడి టిక్కెట్లు సంపాదిస్తున్నారు. లేడీస్ క్యూ సెపరేట్‌గా వుంది. అక్కడ కూడా సుమారుగా క్రిక్కిరిసిపోయే వుంది.

ఎందుకైనా మంచిదని రామారావు రెండు క్యూలవైపు ఒకసారి పరికించి చూశాడు. ప్రయోజనం అట్టే కనపడలేదు. లేడీస్ క్యూ మాత్రం కర్పూరంలా తరిగిపోతోంది. ధైర్యం చేసి రామారావు క్యూలో వున్నవారిలో ఆఖరివారిని గొంతు పెగిల్చి "ఏమండీ" అని అన్నాడు. అంతే!! ఆమె రామారావు వైపు చూడడం, రామారావు ఆమెవైపు చూడడం, 'మీరా', 'మీరా' అని అనుకోవడం- జరిగిపోయాయి. ఆమె సాక్షాత్తు లలిత- ఒకప్పుడు రామారావు భార్య. పదిహేను సంవత్సరాల తర్వాత ఇప్పుడే ఒకర్నొకరు చూస్కోవడం.

"మీకు టిక్కెట్టు కావాలా...
నేను తెస్తానులెండి" అంది లలిత.

లలిత వచ్చే లోపున రామారావుకు ముచ్చెమటలు పోశాయి. బుర్ర వేడెక్కింది. ఒళ్లంతా ఓ మారు గోక్కోవాలనిపించింది. ఫ్యాన్ క్రింద వెళ్లి నుంచుంటే, లలిత ఒయ్యారంగా వచ్చి ప్రక్కన నుంచుంది.

ఒకర్నొకరు కుశల ప్రశ్నలు వేసుకున్న తర్వాత, సినిమాకు బోలెడంత టైమ్ వుందని తెలుసుకున్నాక, పక్కనే వున్న ఊటీ హోటల్లోకి దారి తీశారు. నడుస్తున్నంత సేపూ రామారావు అదోలా ఫీల్ అవుతున్నాడు. లలిత మాత్రం ఎంతో క్యాజువల్‌గా, ఏమీ తెలియనట్లుగా, ఎంతో ఫ్రెండ్లీగా మాట్లాడసాగింది.

ఆమెతో మాట్లాడుతూనే రామారావు గతంలోకి ఓ దూకు దూకి, సింహావలోకనం చేసుకోసాగాడు. విజయవాడ సీతారాంపురంలో లలిత సొంత ఇంట్లో ఓ పోర్షన్‌లో రామారావు అద్దెకుండేవాడు. అప్పట్లో లలిత కాలేజీ స్టూడెంటు. ఓ విధంగా ఇంటెలిజెంట్ అనే చెప్పాలి. రామారావు గవర్నమెంట్ ఆఫీసు గుమాస్తా. బాగా చదువుకున్న వ్యక్తి. నమ్మదగ్గవాడు. గుణవంతుడు. గంగరాజు సత్రం ప్రాంతంలో రామారావు ఫలానా వుద్యోగి అంటే తెలియని వారుండరు. లలిత ఇంటెలిజంటే కాక, బాగా యాక్టివ్. బోలెడంత మంది ఫ్రెండ్సు, సినిమాలు, నాటకాలు... వుత్సాహంగా, కలుపుగోలుగా వుడేది. అయితే లలిత కొంత మందితో ఎబ్బెట్టుగా తిరగడం వాళ్ల ఇంటిలో పడని విషయం.

అంచేత, ఆ రోజుల్లో వాళ్ల తల్లిదండ్రులు రామారావుపై ఆశలు పెట్టుకోవడమే కాక, ఏదో విధంగా అతన్ని పెళ్లికి ఒప్పించారు. ఆమె కాలేజీ స్టడీస్ అవడం, పెళ్లి జరిపించడం ఒకే పంథాలో ముగిశాయి.

కాని, ఎంతో చలాకీగా వుండాల్సిన లలితలో కొన్ని మార్పులు ఉదయించాయి. ముభావంగా వుండడం,

ప్రొఫెసర్ ఎస్. చంద్రశేఖర్

అప్పుడప్పుడు రామారావుతో ఏదో విధంగా గిల్లికజ్జాలు పెట్టుకోవడం, గుమాస్తాగిరి అంటే అసహ్యంగా చూడడం, డబ్బులు చాలడం లేదని అసంతృప్తి, నైరాశ్యం వంటి వికారాలు చోటుచేసుకున్నాయి.

ఇవి చాలవన్నట్టు ఆమె జతలో చదువుకున్న సీనియర్ విద్యార్థి సూర్యంతో అప్పుడప్పుడు తిరగడం వంటి విషయాలు అందరికీ తెలిశాయి. సూర్యం బాగా డబ్బున్నవాడు, అందగాడు, మాటకారి. రామారావు వీరిద్దరి విషయంలో కలుగజేసుకోకుండా ఒక విధంగా తనకు తానే హాని చేసుకున్నాడు.

లలిత సూర్యంతో విజయవాడ వదిలిపెట్టి వైజాగ్ చేరింది. వైజాగ్ నించి రామారావుకు వ్రాసిన ఉత్తరంలో సారాంశం ఇలా వుంది-

"మీ పక్కన నేను రాణించలేనని నాకు బాగా తెలుసు. అయినా కొన్ని కారణాల వల్ల మిమ్మల్ని పెళ్లి చేసుకున్నాను. నాకు పెళ్లి సరదా తీరింది. కాని జీవితంలో పట్టు దొరకలేదు. నా ప్రస్తుత పరిసరాల్లో నాకు సరిపడ్డ స్నేహితులు, ఉద్యోగం, డబ్బు, అన్నిటికీ మించిన కొత్త కొత్త అవకాశాలు ఎన్నో వున్నాయి. బంధాలతో, అనుబంధాలతో తులతూగడం నాకు కష్టసాధ్యం. అంచేత నన్ను మర్చిపోండి".

అది చదివేక రామారావెంతో రిలీఫ్ ఫీలయ్యాడు అప్పటికప్పుడు. కానీ, క్రమేణా ఏళ్ళు గడవడంలో కొంత బాధ, వెలితి, భ్రమ, అనుభూతి ఒక్కొక్కటి కనిపించసాగాయి. ఒంటరితనంలో ఒక విధమైన విసుగు, వైఫల్యం చోటు చేసుకున్నాయి. కాని తిరిగి పెళ్లి చేసుకునేందుకు మానసికంగా, వ్యక్తిగతంగా, సాంఘికంగా ఏ మాత్రం మొగ్గు చూపడం లేదు. లలిత ఎప్పటికైనా రాకపోతుందా అనే ఊహ, ఆశ కూడా ఒకోసారి చవిచూశాడు ఈ పదిహేనేళ్లలో.

అప్పుడనిపించిందేమిటంటే,
మానవుడు వింత జీవి. ప్రకృతి ప్రాబల్యంలోని ఘటనలూ, సంఘటనలూ మానవుని పరిధులు. ఈ పరిధులు పురుషునికి వర్తించినంతగా స్త్రీకి వర్తించవు. కారణం స్త్రీ ప్రకృతికి చేరువవడమే.

ప్రకృతిలోని పరిపూర్ణత స్త్రీకి స్వంతం. స్త్రీకి ప్రతి విషయం సాధారణం. పురుషునికి ప్రతి విషయం సాధన, శ్రమ, ఘర్షణ, స్పందన, ప్రతిస్పందన, ప్రేరేపణ లాంటివి- పురుషునిలో నైతికంగా కనిపించనివి. అందుకే కొన్ని విషయాల్లో పురుషుడు ప్రత్యేకించి పరిశోధించాలి, కృషి చేయాలి.

ఏమైనా లలిత రాలేదు. రామారావు హైద్రాబాదుకు ఉద్యోగరీత్యా వెళ్లాడు. విశాఖ రావడం కూడా ఉద్యోగరీత్యానే. లలితను అనుకోకుండా కలవడం ఒక వింత సంఘటన.

కాఫీ తాగిన తర్వాత, ఊటీ నించి ఆ కాస్త దూరం పక్క పక్క నడవడం కొంత గగుర్పాటు కలిగించింది. లలిత మాత్రం సవ్యంగా, నాజూగ్గా, సహజంగా కనిపిస్తోంది.

సినిమాలో పక్క పక్కన కూర్చున్నారు. కాని మాట్లాడే అవకాశం అట్టే రాలేదు. వైజాగ్‌లో దాదాపు సెటిల్ అయినట్టుగాను, జీవితంలోని పటుత్వాన్ని ప్రత్యేకతతో అనుభవిస్తున్నట్లుగాను కనిపించింది. మనిషిలో పెద్ద మార్పులు లేవు. ఓ విధంగా ఆకర్షణ పెరిగింది.

సినిమా అయిన తర్వాత కార్యక్రమం గూర్చి రామారావు ఆలోచించసాగాడు. 'లలిత తనని తన ఇంటికి పిలుస్తుందా? పిలిస్తే తన కోణార్క్ ప్రయాణం కాన్సిల్ చేసేసి మరుసటి రోజు పోవచ్చును-' అనుకున్నాడు. సూర్యం గురించి ప్రశ్నించడం అనవసరం అనిపించింది- ఎందుకంటే ఆమె ఒంటరిదానిలాగే కనిపిస్తోంది కాబట్టి. ఆమె పరిస్థితులు ఒక విధంగా రామారావుకు అనవసరం. ఇన్ని సంవత్సరాల తర్వాత కనపడిన లలితను లలితలాగే చూడాలనుకున్నాడు. అదే స్త్రీలోని ప్రత్యేకత. ఆ క్షణంలో రామారావు వెంట వస్తానని చెప్పివుంటే లలితని అమాంతం హత్తుకునేవాడు.

ఎందుకైనా మంచిది, లలిత మనసులో ఏముందో అని సినిమా చూస్తూ చూస్తూ, ఒక్కసారి లలిత చేయి పుచ్చుకొని మృదువుగా నొక్కాడు. లలిత చిరునవ్వు పులుముకుని,

ఆమె కూడా ఒక్కసారి అతని చేతిని నెమ్మదిగా పట్టుకుంది. అంతే! దాని తర్వాత, చంద్రుని కోసమై వువ్వెత్తున ఎగిరె అలల్లా, రామారావు గుండెలో విచిత్రమైన విన్యాసాలు, వినూత్నమైన వినికిళ్లు వినపడసాగాయి. ఎన్నో సంవత్సరాల తరువాయి మీటిన వీణలోని వినిపించని సవ్వడిలో విహంగంలా విహరించాడు.

ఇంతలో గణగణమంటూ ఇంటర్వెల్ బెల్ మోగింది. వారి ఇద్దరి కలలూ కలయికలూ వాస్తవంలోకి విడివిడిగా అడుగుపెట్టాయి.

రామారావు లేచి నుంచున్నాడు. పాప్‌కార్న్ తీసుకొస్తానని బయటికి దారితీశాడు. బాత్‌రూమ్ వైపు ముందు నడక సాగించి, ఆనక హాలు బయటికి నడిచాడు. పాప్‌కార్న్ తీసుకొని ఎంతో ధైర్య స్థైర్యాల్తో, ఆహ్లాదకరమైన

## Letter to the Editor

Dear Dr. Kidambi garu,

I came to NJ with my wife Sarojini on a short two month visit. We had the pleasure of attending a few of the cultural programmes orgnized by TFAS with our daughter Shobha and son-in-law Dr. Ashok Erramilli. We wer also reading with interest your magazine, Telugu Jyoti. I am writing this to compliment you and the Editorial Board for the magnificient job. It is not easy to produce a good magazine purely on a voluntary basis. My hats off to you for a job well done.

It was indeed a pleasure for us meeting Dr. Bhavaraju and a few other trustees of TFAS. My hearty congratulations to them for keeping our culture alive in the US. All your members may not be attending all the programmes. But, I am sure all the members are attending some programmes. We wish TFAS and Telugu Jyoti all success and well-deserved recognition.

We are leaving for India this week, but look forward to enjoying your programmes and your magazine when we visit next time.....

**M.S. Prakasa Rao, Mg.Dir. Supraja Communications, Bangalore, India.**

**Sept. 23, 1991**

(Mr. Rao was responsible for coordination of Bangalore Telugus during the First World Telugu Conference, Hyderabad in 1974.

(30వ పేజీ తరువాయి.

చిరునవ్వుతో తమ సీట్ల వైపు నడిచాడు. అంతే! లలిత అదృశ్యమయింది. వడివడిగా బయటికి నడిచి లలిత ఎక్కడుందా అని చూశాడు. లలిత ఎక్కడా లేదు. ఇప్పుడు జరిగిందే పదిహేను సంవత్సరాల క్రితం జరిగింది. ●




PROFESSIONAL QUALITY CONVERSION OF VIDEO CASSETTE THROUGH:

**DIGITAL SYSTEM**

PAL to NTSC, NTSC to PAL, SECAM to NTSC, VHS, BETA, U-MATIC (¾")

RK VIDEO DUB — PAL • NTSC • SECAM

ASK FOR BELANI

**R.K. VIDEO DUB, INC.**

60-15 ROOSEVELT AVE., WOODSIDE. N.Y. 11377

**(718) 639-2881 • 1-800-734-0880** (Within N.Y.S)

**1-800-851-8514** (Outside N.Y.S.)

Or visit any of our following locations

**QUEENS:** R.K. VIDEO DUB. INC at SAM & RAJ
37-08 74th St., Jackson Heights, NY 11372 **(718) 803-1013. Ask for LILU**

**MANHATTAN:** 1182 Broadway, Suite 1607, N.Y., N.Y. 10001
**(212) 213-8457** 11AM-5PM

**BOMBAY, INDIA: 483832, 481468. Ask For PRATAP**

# Sari Emporium & Sona Jewellers

A Unique Sari, Fabric, Gold & Gold Ornament Store

**Grand Deepavali Sale Going On**

16 Marconi Avenue
1341 Corner of Oak Tree Road
Iselin, NJ 08830
(908) 283-4768

Exit 131 off Garden State Parkway - Left at light - First Left Turn - Right at the light - Two blocks and make a left and find the store at the right shopping Center

# Pure Kanjeevaram SILK SAREES

NEW ARRIVALS

VARIETIES COLORS

**Bargavi Sundararajan**

Phone : (908) 819-0773
Fax (908) 985-4799

# ఎడాలెసెంట్ లవ్

— మల్లి భానుమూర్తి

## యూనివర్శిటీ!

### ఆర్ట్స్ కాలేజ్ బిల్డింగ్!

### అది సెకండ్ ఫ్లోర్... ఇది ఎకనామిక్స్ డిపార్ట్‌మెంట్. ఇది ఫస్టియర్ క్లాస్ రూం!

క్లాసంతా నిశ్శబ్దంగా వుంది. నిశ్శబ్దంగా వుందంటే ఖాళీగా వుండాలి. చిత్రంగా క్లాస్ రూం నిండుగా వుంది. నిండుగా వున్న క్లాస్ రూం నిశ్శబ్దంగా వుండడం విచిత్రం అయితే, ఆ విచిత్రానికి కారణం అది ప్రొఫెసర్ శాంతగారి క్లాస్ కావడం...

అందరి చూపులు డోర్ మీదే! ... అందరి చెవులు వరండా ప్రతిధ్వనించే శాంత మేడం నడకల లయల మీదే!!

ఫస్టియర్ క్లాసెస్ ప్రారంభమై మూడు రోజులయింది. ఈ మూడు రోజులుగా ఆమె క్లాసు తీసుకుంటోంది.

మొదటి రోజే ప్రొఫెసర్ శాంతను చూసి క్లాస్ మొత్తం నోరు వెళ్ళబెట్టారు. రెండవ రోజు తల తిప్పకుండా చూశారు. మూడవ రోజు రెప్ప వేయకుండా చూశారు. నాలుగవ రోజు ఊపిరి బిగబెట్టి చూస్తున్నారు ఆమె రాక కోసం... ఆమె దర్శనం కోసం. విద్యార్థులలో ఇంత సంచలనానికి కారణం ప్రొఫెసర్ శాంత అసాధారణమైన అందం. ప్రొఫెసర్ శాంత విలక్షణమైన సౌందర్యవతి.

ఆమె అందం వర్ణనాతీతం... ఏ కోణంలోంచి చూసినా చూపును కట్టేయ్యగల అందం... మనస్సును స్పందింపజేసే సౌందర్యం...

శారీరక సౌందర్యానికి తోడు పరిణతి చెందిన మేధ ఆపాదించిన మానసిక ఔన్నత్యం ఆమెను మరింత గొప్పగా ప్రకాశింపజేస్తూంది.

ప్రొఫెసర్ శాంత ఆ ఫస్టియర్ విద్యార్థులకి కొత్త కావచ్చుగాని ఆమెకు ఇలాంటి కుర్రాళ్ళు - విద్యార్థినులు కూడా చాలా సాధారణ విషయం.

అందుకే ఆమెలో ఎప్పుడూ ఒకే నిండుతనం... ఆహ్లాదకరమైన గాంభీర్యం!

గుమ్మంలో ప్రొఫెసర్ శాంత!

ఆమెను చూస్తూ పిల్లలు అంతా లేచి నిలబడ్డారు... మౌనంగా.

"గుడ్ మోనింగ్..."

చిరునవ్వుకు బుగ్గలు సొట్టలు పడగా పెదవులపై కాంతిరేఖ మెరిసి మాయమైంది. ఓ సారి కళ్ళజోడు సర్దుకొని కూర్చుంది శాంత...

అలవోకగా చెయ్యి పైట మీదకు వెళ్ళి తిరిగి టేబుల్‌పై అటెండెన్స్ రిజిష్టర్‌ను తెరచింది.

రెప్పలెత్తి చూసిందామె. అందరి చూపులు తన మీదే... ఓసారి రెప్పలు కదిపి ఒక్కొక్క పేరు పిలవసాగింది.

ఆమె నోటితో తమ పేరు వినడం ఎవరికి వారికి ఎంతో థ్రిల్లింగ్‌గా వుంది.

"ఎస్...మాడం"

"ప్రెజెంట్ మాడం..." అంటూ అటెండెన్స్ పలకసాగారు.

"మిష్టర్ జి... జగన్ మోహన్‌రావ్..."

జవాబు లేదు.

తిరిగి పిలిచింది.

జవాబు లేదు.

తలెత్తి చూసింది... వచ్చాడా, రాలేదా అన్నట్లు.

క్లాసులో అంతా తల తిప్పి ఓ అబ్బాయి వంక చూశారు విచిత్రంగా; 'వచ్చీ అటెండెన్స్ పలకడేం?' అన్నట్లు.

అయితే జగన్ అటే... శాంతనే చూస్తున్నాడు. అతని ముఖం అద్భుతానందాన్ని ప్రతిఫలిస్తోంది. అలౌకికంగా స్పృహలోలేనట్లు తదేకంగా రెప్పవెయ్యకుండా, కనుగుడ్డు కదపకుండా ఊపిరి బిగబెట్టి శాంతనే చూస్తున్నాడు.

అతని పేరే జగన్‌మోహన్‌రావ్ అని శాంత గుర్తించింది. కనుబొమలు ముడిచి చిరాగ్గా చూసింది.

"మిష్టర్ జి. జగన్‌మోహన్‌రావ్" కొంచెం గొంతు పెంచి పిలిచింది.

జగన్ ఉలిక్కిపడ్డాడు... తుళ్ళిపడ్డాడు... తత్తరపడ్డాడు... కాని సిగ్గుపడలేదు.

"ఎస్ మాడం" అన్నాడు చురుగ్గా...

అందరూ జగన్‌ను గమ్మత్తుగా చూశారు.

శాంత కూడా ఆశ్చర్యంగా చూసింది. తనను చూసి మైమరచిపోయే కుర్రాళ్ళు తెలుసుగాని మరీ ఇంతగా ట్రాన్స్‌లోకి పోయినట్లు ఎవ్వరూ ప్రవర్తించలేదు. చటుక్కున ఆలోచన ఆపి అటెండెన్స్ పిలవసాగింది. ఆ తర్వాత పాఠం చెబుతూ జగన్ వైపు చూడకుండా వుండలేకపోయిందామె.

జగన్ లెక్చర్ వినడం లేదు... పరధ్యానంగా లేదు... ఏదో ఆలోచించడం లేదు... ఎటో చూడడం లేదు, సర్వేంద్రియాలు కేంద్రీకరించి శాంతను చూస్తున్నాడు... అంతే—

తొలిసారి... ఓ స్టూడెంట్ ఉనికి శాంతకి కొంత ఇబ్బంది కలిగించింది. పుట్టినప్పుడే తుషారబిందువులా వున్న శాంతకు ఆమె అందం, గొప్పదనం మంత్రసాని దగ్గర మంచి ప్రతి ఒక్కరూ చెబుతూనే వున్నారు. అయితే వయస్సు వచ్చాక అందం కలిగించే సమస్యలు ఆమెకు అనుభవం కాసాగాయి. పుట్టిన పిల్లాడి మొదలు నందేళ్ళ వృద్ధులవరకూ మగాళ్ళేకాదు స్త్రీలు కూడా ఆమె వైపు చూసి తల తిప్పుకోలేకపోయేవారు.

మంచి కుటుంబంలో పుట్టిన శాంత స్వతహాగా తెలివైన అమ్మాయి కావడంతో భవిష్యత్తును ఊహించుకోగలిగింది. సమాజాన్ని 'ఫేస్' చెయ్యడానికి వీలయినంత సింపుల్‌గా వుండసాగింది. దాంతో వెంటపడే కుర్రాళ్ళకి ఆమె మంచి రిప్లై వుండేది కాదు. ఎలా ప్రవర్తించినా చిరునవ్వుతో తలొంచుకొని వెళ్ళిపోయేది. వెంటపడే అబ్బాయిలకి తర్వాత ఏం చెయ్యాలో తోచేది కాదు.

దాంతో అందరి పరిస్థితి శాంత విషయంలో కేవలం నోరు వెళ్ళబెట్టి చూడడమే! ఆశయాలు, ఆశలు విస్పష్టంగా ఏర్పడ్డాక ఆమెను బాహ్య ప్రపంచం ఏమీ చెయ్యలేకపోయింది. రామకృష్ణతో పెళ్ళి, ప్రశాంతమైన సంసార జీవనం, లెక్చరర్ ఉద్యోగం, రీసెర్చ్, డాక్టరేట్, ఇద్దరు పిల్లలు, ముప్పైఅయిదేళ్ళ వయస్సు చాలా కాజువల్‌గా ఆమెను హత్తుకొన్నాయి.

ప్రొఫెసర్ శాంతగా ఆమెను యూనివర్సిటీ గౌరవిస్తోంది. ఆ గౌరవం వెనకనే ఆమె అందం పట్ల ఆరాధన మంచింది. అందం ఎప్పుడూ 'సెకండరీ'గా వుంచి ప్రతిభనే గౌరవించేలా ప్రవర్తించడం శాంత క్రియేట్ చేసింది. ఆమె మృదువైన ప్రవర్తన, ఎవ్వరినీ అతిగా అభిమానించకపోవడం, అతిగా శత్రుత్వాన్ని ప్రదర్శించకపోవడం ఆమెను రక్షిస్తున్నాయి. ఎవరైనా ఆమె అందాన్ని అభినందించబోతే నవ్వేసి టాపిక్ మార్చేస్తుంది. ఇదంతా చరిత్ర అయితే ఇప్పుడు జగన్ ఓ చరిత్ర సృష్టించాడు.

ఆ రోజంతా జగన్ చూపు శాంతను వెన్నాడింది. అంతేకాదు ఆ రోజంతా స్టూడెంట్స్ శాంతను చూసి ముసిముసిగా నవ్వుతూ చెవులు కొరుక్కోసాగారు. అప్పుడే ఫేకల్టీకి కూడా తెలిసినట్టు వుంది. అంతా గమ్మత్తుగా చూడసాగారు.

ముప్పైఅయిదేళ్ళుగా ఏ అంశం అయితే చర్చించబడకుండా కాపాడుకుందో ఆ అంశం ఒక్క రోజులో

చర్చనీయాంశమైంది.

శాంతకు ఈ విషయం మర్నాడు ఉదయం కాలేజ్‌కి రాగానే చూస్తున్నాడు జగన్. లైబ్రరీలో ఫాన్స్ తిరుగుతున్న శబ్దం, పేజీలు కదులుతున్న శబ్దం తప్ప అంతా అదోలాంటి నిశ్శబ్దం.

"మిస్టర్ జగన్... నీతో కొంచెం..."

"ఏం మాట్లాడతారో నాకు తెలుసు మేడం... 'నీ కంటే పెద్ద దాన్ని బాబూ' అంటారు. 'ఇలా, నాతో ప్రవర్తించడం తప్పు' అంటారు. 'నాకు నీ వయస్సున్న కొడుకున్నాడు' అంటారు. 'నీ పిచ్చి మానుకో' అంటారు... అవునా?"

నివ్వెరపడినట్టు నిలబడింది శాంత... అతను కరెక్ట్‌గా ఊహించాడు.

"బట్ ఐ యాం సారీ మేడం ... ఐ లవ్ యూ... ఐ ఎడోర్ యూ... ఐ...ఐ..."

"ఓ.కె. జగన్. అయితే నన్నేం చెయ్యమంటావ్?" అసహనంగా అడిగింది శాంత.

నన్ను జేబులోంచి ఓ కవర్ తీసి ఇచ్చాడు - "ఇది చదవండి...బై..." చురుగ్గా వెళ్ళిపోయాడు.

ఓ క్షణం అలా వుండిపోయింది శాంత...

ప్రొఫెసర్ శాంత!

ఐ లవ్ యూ ... ఐ లవ్ యూ... ఇలా అనడం నా కెంతో ఆనందంగా వుంది. మీరు నాతో అలా అనాలని నా కోరిక... 'ఈ మాత్రమేనా... అనేస్తాను' అనుకోకండి. ఊరికే 'ఐ లవ్ యూ జగన్' అంటే చాలదు. ఆ మాట ఎంతో మధురంగా పలకాలి. నన్ను ముద్దు పెట్టుక్కోవాలి. కేవలం ముద్దేగా అనుకోకండి మేడం ... చాలా మధురంగా ముద్దు పెట్టుకోవాలి. నాతో అవగతమైంది. పదేళ్ళుగా ఎన్నడూ

మామూలు స్టూడెంట్‌లా కనిపించాడు.

పిలవగానే అటెండెన్స్ పలికి ఏదో పుస్తకం చూసుకోసాగాడు.

శాంతేకాదు, క్లాసంతా ఆశ్చర్యపోయింది. జగన్ గుడ్లప్పగించి చూస్తే కార్యక్రమం ముదిరితే మర్నాడు యూనివర్శిటీ గోడల నిండా రాయాలని ఉబలాటపడ్డ స్టూడెంట్స్ అందరికీ గొప్ప నిరాశ కలిగింది.

శాంత తేలికగా ఊపిరి పీల్చుకుంది.

క్లాస్ ఎప్పటిలా మామూలుగా జరిగిపోయింది.

బుక్‌లో ఓ మడిచిన కాగితం!

చురుగ్గా కదిలి కాగితం అందుకొని మడత విప్పి చూసింది.

"మేడం!... ఐ లవ్ యూ..."



ఒళ్ళంతా చెమట పట్టింది.

'ఏం రాసి వుంటాడు?' ఆమె మనస్సు పరిపరి విధాల ఆలోచిస్తోంది. టెన్షన్‌తో అక్కడే ఓ మూల టేబుల్ దగ్గర కూర్చుండిపోయి కవర్ విప్పింది.

చర్చకురాని సమస్య ఇప్పుడామెను కలవరపెట్టింది.

'జగన్ చెలరేగకుండా చూడాలి' అనుకుంది క్లాస్‌కు వెలుతూ.

అయితే విచిత్రంగా 'జగన్' ఎప్పటిలా

తన రూంకి తిరిగొచ్చి బుక్స్ టేబుల్‌పై పెట్టి

కళ్ళజోడు తుడిచిపెట్టుకొని కుర్చీలో విశ్రాంతిగా కూర్చుంది.

అప్పుడు చూసింది టేబుల్‌పై

జగన్!

సంతకం లేదుగాని వెంటనే

అర్థమైంది జగన్ రాశాడని... చివ్వున లేచింది. స్ప్రింగ్ డోర్ లాగి బయటకొచ్చింది.

అవతలగా స్తంభాన్ని ఆనుకొని నిలబడి వున్నాడు జగన్. చిలిపిగా, కొంటెగా, అల్లరిగా చూడడం లేదు. బేలగా, దిగులుగా, భయం భయంగా చూస్తున్నాడు.

శాంత చివ్వున లోపలికి వచ్చింది.

'నలుగురిలో అసభ్యంగా చూడకుండా వుంటే హమ్మయ్య అనుకుందిగాని ఇలా మరో అడుగు ముందుకు వేస్తాడనుకోలేదు. ఈ ధోరణి, ఆ చూపు చూస్తుంటే పిచ్చి ముదిరేలా వుంది. ఈ కుర్రాడికి ఇక్కడే బుద్ధి చెప్పాలి. ఈ లెటర్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ సోమయాజులుగారికిస్తే తిక్క కుదురుతుంది...' అనుకుని లేచి విసవిసా బయటికొచ్చింది. జగన్ వున్న వైపు చూడలేదుకాని, అక్కడే వున్నాడని గుర్తించింది.

మరో నాలుగడుగులు వేసి టక్కున ఆగిపోయింది. కారణం సోమయాజులు వక్రబుద్ధి... చొంగ నోరు... కుటిల నవ్వు... దొంగ ముఖం గుర్తురావడం.

'వీడు ఈ విషయాన్ని పెద్దది చేస్తాడు... పబ్లిసిటీ ఇస్తాడు...'

అడుగు ముందుకు పడలేదు శాంతకు. ఓ క్షణం అలా నిలబడ వెనుతిరిగి జగన్ వైపు చూస్తూ కాగితం ముక్కలుగా చించి గిరాటేసి విసవిసా లోపలికి వెళ్ళిపోయింది. అక్కడే శాంత పెద్ద తప్పు చేసింది.

హెడ్‌కి కంప్లెయింట్ చెయ్యకపోవడం జగన్‌ను మరింత ప్రోత్సహించినట్టయింది. రోజూ శాంత టేబుల్‌పై ఓ గులాబి పువ్వు వుంచేవాడు. ఏదో ఓ టైంలో ఆమె బుక్స్‌లో 'ఐ లవ్ యూ మేడం' అని రాసిన పేపర్ పెట్టేసేవాడు. అవర్స్ లేనప్పుడు ఎప్పుడూ ఆమె రూమ్ ముందే పడిగాపులు పడి వుండేవాడు. ఎప్పుడూ అదే చూపు, ఆరాధనగా, భక్తిగా... పిచ్చిగా.

క్లాస్ రూంలో మాత్రం అప్పలు చూసేవాడు కాదు. కాలేజి, యూనివర్సిటీలో ఎవ్వరికీ ఈ విషయం తెలియదు. కాని ప్రతి క్షణం శాంతను వెంటాడసాగాడు జగన్. ఓ రోజు రూమ్‌లోంచి బయటికొచ్చింది... ఎదురుగా వరండా గోడ మీద "ఐ లవ్ యూ..." అదే రాత... కాని సంబోధనగాని, సంతకం గాని లేవు... మర్నాడు ఆర్ట్స్ కాలేజ్ ఎంట్రెన్స్ గోడ మీద "ఐ లవ్ యూ..." డిపార్ట్‌మెంట్ లైబ్రరీలో "ఐ లవ్ యూ..." కనిపించీ కనిపించకుండా... కేవలం శాంతే గుర్తించేలా రాస్తున్నాడు.

రాను రాను జగన్ ప్రేమ శాంత భరించలేనట్టు తయారైంది. ప్రతి క్షణం అతనే గుర్తురాసాగాడు. కాలేజ్, క్లాసు అనేసరికి వణుకు వస్తోంది...

ఓ రోజు ఉదయాన్నే లేచి బ్రష్ నోట్లో పెట్టుకుని బయటికొచ్చింది. ఎదురుగా రోడ్డు కవతల గోడ నానుకుని 'జగన్!'

తుళ్ళిపడింది. అలాగే చూస్తున్నాడు ఆరాధనగా...

లోనకెళ్ళిపోయింది. ఓ గంట తర్వాత కిటికీలోంచి చూస్తే ఎదురుగా గోడంతా "ఐ లవ్ యూ..."

ఆ రోజు లైబ్రరీకి వెళ్ళింది శాంత... పీరియాడికల్స్ సెక్షన్‌లో 'సాటర్‌డే ఈవెనింగ్ పోస్ట్' పాత సంచికలు తిరగేస్తుంటే ఎవరో చూస్తున్నట్లు అనిపించి తల తిప్పి చూసింది. అవతల షెల్ఫ్ లోంచి 'జగన్'.

ఓ క్షణం ఆలోచించి అతనికి దగ్గరగా వెళ్ళింది.

నిజమా, కలా అన్నట్టు కలిసి బీచ్‌లో నడవాలి. కేవలం కలిసి నడవడమేగా అనుకోకండి. నా నడుం చుట్టూ చెయ్యి వేసి ప్రేమగా కలిసి నడవాలి. ఆ తర్వాత మనిద్దరం కలిసి డిన్నర్ తీసుకోవాలి. నా ప్రేమను, నా ఆరాధనను స్వీకరించాలి... నన్ను నా ప్రేమను నిజంగా గుర్తించాలి. అప్పుడు ముద్దు పెట్టుకోవాలి. చాలు మేడం... అంతే... అంతకంటే ఇంకేమీ కోరను. ఆ తర్వాత మిమ్మల్ని ఇబ్బంది పెట్టను. నా కోర్కె తీరుస్తారని ఆశిస్తున్నాను. ఇదేదో పిల్ల చేష్టలు అని ఊరుకుంటే నేనూరుకోను. నా పంతం చూశారుగా. అది శాంపిల్ మాత్రమే. తర్వాత మనిద్దరి పేర్లు గోడలకెక్కిస్తా... మన ప్రేమ యూనివర్శిటీ అంతా టాంటాం చేస్తా... తర్వాత ఉరిపోసుకుంటా. నా సీరియస్‌నెస్ మీకు తెలుసని నాకు తెలుసు. ఎల్లుండి అంటే బుధవారం మీరు నా ప్రేమను స్వీకరించే రోజు. ఆ రోజు సాయంత్రం నాలుగు గంటలకు మనం రామకృష్ణా బీచ్‌లో ఐస్ పార్లర్ దగ్గర కలుసుకుంటాం... బై...బై... థాంక్యూ...

మీ ఆరాధకుడు జగన్

ఉత్తరం చదివి స్తబ్దుగా కూర్చుండిపోయింది శాంత. ఆమె బుర్ర మొద్దుబారిపోయింది. బీచ్‌కి వెళ్ళాలా... వద్దా?

మెదడంతా తొలిచేస్తోందా ప్రశ్న. మరొకరికి చెప్పుకునే విషయం కాదు. కాని ఆ రాత్రి భర్తతో చెప్పింది. వీలయినంత కాజువల్‌గా చెప్పింది.

"ఏమండోయ్... నాకో కుర్రాడు లవ్ లెటర్ రాశాడు..." అతని ప్రతిస్పందన కోసం ఊపిరి బిగబెట్టి చూసింది.

బోర్లాపడుకున్న రామకృష్ణ చటుక్కున తిరిగి శాంతను మీదకు లాక్కున్నాడు.

"ఇంత కాలానికి మా ఆవిడ అందం మీద నాకు నమ్మకం కుదిరిందోయ్" అతను చుట్టుముట్టెయ్యడంతో ఏమీ అనలేకపోయింది.

ఆ మర్నాడంతా ఇదే ఆలోచన-

బుధవారం సాయంత్రం మూడు గంటలకే బయల్దేరి కారులో బీచ్‌కి ఎదురుగా వున్న "సీ పెర్ల్" రెస్టారెంట్‌కి వెళ్ళింది. ఫస్ట్ ఫ్లోర్‌లో కార్నర్ టేబుల్ దగ్గర కూర్చుంటే ఎదురుగుండా బీచ్‌లో ఐస్‌క్రీం పార్లర్ స్పష్టంగా కనిపిస్తుంది. అక్కడ కూర్చుని తీక్షణంగా చూడసాగింది శాంత.

మూడున్నర... నాలుగు...

జగన్ రాలేదు.

నాలుగున్నర...అయిదు...అయిదున్నర... ఆరు... ఆరున్నర... చీకటి బాగా ముసిరింది. జగన్ జాడ లేదు.

శాంతకు ఆశ్చర్యం పెరిగిపోయింది. ఎందుకు రాలేదు జగన్?! జవాబు ఊహకందలేదు. ఆ తర్వాత రోజు క్లాసులో కూడా లేదు. కాలేజీకి రాలేదు. ఆ రోజు కాస్త తేలికగా ఊపిరి పీల్చుకుంది శాంత.

ఆ తర్వాత రోజు వచ్చాడు - క్లాసులో కనిపించాడు. అతన్ని చూసి ఆశ్చర్యపోయింది శాంత. ఎటో చూస్తూ తనలో తానే నవ్వుకుంటున్నాడు. ఆమెకు భయం వేసింది పిచ్చెక్కిందేమోనని. ఆ రోజు అసలు శాంత రూమ్ వైపు కూడా రాలేదు. ఆ మర్నాడు... ఆ తర్వాతి రోజు... అసలు శాంత వైపు కన్నెత్తి చూడడం లేదు. క్లాసులో కన్పిస్తున్నాడు. క్లాస్ కాగానే హడావిడిగా వెళ్ళిపోతున్నాడు మంచి విద్యార్థిలా.

ఇప్పుడు శాంతే జగన్ వంక తేరిపార చూస్తోంది.

ఎందుకిలా మారిపోయాడో ఆమెకు అర్థంకావడం లేదు.

మరోవారం తర్వాత బందరు నుంచి రామకృష్ణ స్నేహితుడు చంద్రశేఖర్‌రావు వచ్చాడు ఇంటికి... ఆయన కూతురు లలిత హాస్టల్లో వుండి బయాలజీ చేస్తోంది. లలిత మంచిచెడ్డలు రామకృష్ణ, శాంత చూస్తుంటారు. లలిత కూడా వచ్చింది. పిచ్చాపాటి కబురులయ్యాక అసలు విషయం చెప్పాడు చంద్రశేఖర్‌రావు.

"ఈ రోజుల్లో ఆడపిల్లలు మరీ దూకుడుగా వుంటున్నార్రా రామకృష్ణా! ఇది చూశావా... మన లలిత... ఓ అబ్బాయికి ప్రేమ లేఖ రాసిందట. ఆడపిల్లే రాసేసరికి ఏ కుర్రాడు మాత్రం ఎగిరి గెంతెయ్యకుండా వుంటాడు!? వాడు ఎగిరి గంతేశాడు. ఆ అబ్బాయి వివరాలు తెలుసుకొని నాకు రాసింది సెంకిపిల్ల. నేను వెంటనే వెళ్ళి అతని పెద్దలతో అన్నీ మాట్లాడాను. అంతా శుభంగానే వుంది... కాని కుర్రాడి గుణగణాలేమిటో..." చెప్పాల్సిందంతా చెప్పి ఆపాడు. లలిత చిరాగ్గా చూసింది తండ్రివంక.

రామకృష్ణ నవ్వి "లలితే ప్రేమించి వెంటపడిందంటే మంచి కుర్రాడే అయి వుంటాడ్రా!"

శాంత లలిత వంక చూసి కొంటెగా నవ్వి "నీకు అంతగా నచ్చిన కుర్రాడెవరే లలితా?" అంది.

లలిత లలితంగా నవ్వి సిగ్గుగా చెప్పింది "మీ డిపార్ట్‌మెంటే ఆంటీ...జగన్..."

తుళ్ళిపడింది శాంత...

చంద్రశేఖర్‌రావు అన్నాడు — "కేవలం వారం రోజుల్లో ప్రేమించుకొని పెళ్ళికి హడావిడి పడిపోతున్నారు. ఆ కుర్రాడు ఎలాంటి వాడో?"

మనస్ఫూర్తిగా చెప్పింది శాంత. "మంచి కుర్రాడు."

●

---

పర్యటననుంచి వచ్చిన మంత్రిగారు ఆ గ్రామాలలోని ప్రజల విజ్ఞాపన పత్రాలను పరిశీలిస్తున్నారు. ఆఊరిలో ఉన్న దొంగలు ఇలా విన్నపం చేసుకొన్నారు. "అయ్యా! మా ఊరిలో ఒకే ఒక్క బ్యాంకు ఉండడం వలన మేము పొరుగూరు పోవలసివస్తోంది. కావున వెంటనే మరొక రెండు బ్యాంకులను మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాం" అని.

—నగేష్, విజయనగరం

రామస్వామి హోటల్‌లో సర్వరు తెచ్చిన కాఫీ త్రాగుతుండగా ఆకాఫీలో చచ్చిన ఈగ ఒకటి కనబడింది. వెంటనే సర్వర్ని పిలిచి.

"ఏమిటయ్యా ఇది! నువ్వు తెచ్చిన కాఫీలో ఈగ చచ్చి పడి ఉంది. ఇంకొకటి తీసుకుని రా!" అని అరిచాడు కోపంగా.

"ఈగనా? కాఫీనా?........" తక్కున ప్రశ్నించాడు సర్వరు వెంటనే.

"ఏమండీ అల్లుడు అమ్మాయి హనీమూన్‌కి కాశ్మీర్ పోతారట" అంది సీతమ్మ భర్తతో.

"ఎలాగూ నేను కాశ్మీర్ పోవాలనుకున్నా కదా! అయితే నేను. అల్లుడు పోయి వస్తాం అమ్మాయి ఖర్చులుమిగిలిపోతాయి!" అన్నాడా పిసినారి భర్త.

—యం. మహేష్‌శాయికుమార్. వనపర్తి

ఒక హిందీ సినిమాకి పక్కాకి పక్కా కాపీకొట్టి తెలుగులో సినిమా తీశాడో నిర్మాత.

"మీ చిత్రం ఫలానా హిందీ చిత్రంలా వుంది?" అని అడిగిన ఓ పత్రికా విలేఖరికి నిర్మాత ఇలా చెప్పాడు.

"ఆ సినిమాకి. ఈ సినిమాకి ఎక్కడా పోలికల్లేవు. అసలు ఈ సినిమాలోని నటీనటులందరు తమ డైలాగ్స్ తెలుగులో చెబుతున్నారుగా!"

—ఋషిశ్రీ, కన్నమపాలెం

# తానా ప్రయాణం

లక్ష్మి రాయసం, PLAINSBORO, NJ 

ఆ రోజు జులై 4వ తారీకు. న్యూజెర్సీలోని తెలుగువారు కొంతమంది తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా) ఉత్సవాలకు అట్లాంటా వెళుతున్నారు. మన సంస్కృతి, సాంప్రదాయం ఉద్ధరింపు గురించి జరిగే ఉత్సవాలు అబ్బాయిలందరి ప్రోత్సాహముతో నేను కూడా బయలుదేరాను. ఈ దేశంలో అన్నీ కొత్త కాబట్టి నాకు చూపించడానికి పెద్దకోడలు వచ్చింది. నన్ను బస్సు ఎక్కించడానికి చిన్న కోడలు వచ్చింది.

ఉదయం 7 గం॥ రఘునాథరావు గారి యింటి నుండి బయలుదేరాలని అందరం అక్కడికి చేరుకున్నాం. కానీ కారణాలు ఏమో, ఎవరికీ తెలియవు కానీ బస్సు అనుకున్న సమయానికి రాలేదు. ఒక గంట ఓపిక పట్టారు. వచ్చిన వారంతా ఈ ప్రయాణం గురించి తెల్లారగట్లే లేచి, పనులన్నీ ముగించుకొని వెళ్ళేవాళ్ళకు వీడ్కోలు చెప్పుదామని వచ్చినవారంతా విసుగు, నిరుత్సాహము మొదలయ్యాయి.

"ఆ:! ఇది తెలుగువాళ్ళ ప్రోగ్రాము కదండీ!. అందుకనే బస్సు లేటయింది. లేకపోతే అమెరికాలో అన్ని పనులు టంచనుగా అవుతాయనుకున్నాను. తెలుగువారి గాలి సోకివుంటుంది. అసలు బస్సు బయలుదేరలేదట. రెండవ డ్రైవరు దొరకలేదట. మనం కుదుర్చుకున్న బస్సుగాక వేరేది వస్తుందట... అనేక రకాల ఊహాగానాలు మొదలయ్యాయి. ఎట్టకేలకు నాలుగు సార్లు కాఫీలు, పొద్దుటి టిఫిన్ కోసం చేసిన ఉప్మాలు అవి తినేసి మజ్జిగలు, పళ్ళరసాలు త్రాగి, కడకు 11 గంటలకు వచ్చిన బస్సులో 47 మంది మెంబర్లము బయలుదేరాము.

సగం దూరం వరకూ బాగానే వుంది. "ఏమండీ వెనుక సీట్లవారికి గాలి వేయడం లేదు. AC వున్నా వేయలేదు. అసలు వుందా అని కొందరికి అనుమానం వచ్చింది. AC వెయ్యక పోవడం కాదు, అసలు AC లేదట. అయ్యబాబోయ్ అయితే నేను కూర్చోను, నేను కూర్చోను అంటూ అసౌకర్యానికి గురయ్యారు కొందరు. ఎవరో అన్నారు బస్సు మధ్యలో ఎక్కడో ఆపుతారేమండీ, విశ్రాంతి ఏరియాలో ఆపినప్పుడు చూద్దాం అని.

"పోనీ, కాలక్షేపానికి VCR అయినా పెట్టండి"... ఇంకొకరి అభ్యర్థన. "అదీ పని చేయడం లేదండీ." అసలు క్యాసెట్టు VCR లోకి వెళ్ళందే...

"పోనీ, TV అయినా పెట్టండి, టి న్యూస్ అయినా చూద్దాం. ఇంకేదీ పనిచేయడం లేదండీ బస్ ఆగినప్పుడు చూద్దాం." అప్పటికే అందరికీ నీరసాలు వచ్చేశాయి. మీరేమండీ. బస్సు ఇల్లాంటిదయితే పిల్లలూ, పెద్దలు ఏమయిపోతారు అని ఇంకొకరు. అయితే వీళ్ళేదో యిబ్బంది పడవల్సు.

ఎట్టకేలకు విశ్రాంతి కొరకు బస్సు దిగేరు. ఇప్పుడైనా చూడండి బస్సు సంగతి.. అందరూ తలో మాట డ్రైవర్లకు చెప్పారు. ఏమర్థమయిందో తెలియదు. బస్సు దూరంగా పోయింది. భోజన కార్యక్రమాలు ముగించి మళ్ళీ బస్సు బయలుదేరింది.

10 గంటలకు చేరవలసిన గమ్యానికి 20 గం॥ పట్టింది. డ్రైవర్లకు కొత్త, అనుభవం లేకపోవడం మూలాన్న ఎలాగో తెల్లవారగట్ల 5 గం॥లకు చేరుకున్నాము. 8 గంటలకు కార్యక్రమాలు ప్రారంభం. ఎవరి గదులలో వారు తాళాలు పుచ్చుకుని బయలుదేరాము. మాకు యిచ్చిన గదిలో ఇదివరకే రాణీ గారు అంతకు మునుపే వచ్చివున్నారు.

తలుపులు తీస్తూనే మీరా? లక్ష్మి గారూ యింకా ఎవరో అనుకున్నాను. పాత పరిచయం, జ్ఞాపకాలు చాలా సేపు గుర్తు చేసుకున్నాము. ఉదయం నుండే కార్యక్రమాలు ప్రారంభం.

ఆ రోజు అమెరికాలో వున్న ఆంధ్రులందరూ అక్కడే ఉన్నట్లు అనిపించింది. ప్రపంచములో చూడగలిగిన అన్ని రంగులూ అక్కడే కనబడ్డాయి. ఎంతో ఖరీదైన రంగురంగుల జరీబట్టలు, పట్టుచీరలు, చీరలకు మించిన నగలు. కాసుల పేర్లు, అరవంకీలు, వడ్డాణాలు. వేటికవిటితో ఒకరికొకరు తీసిపోరన్నట్లు తిరుగుతున్నారు. పరికిణీలు గలవారు, ఓణీలవారు ఎవరేమిటి? భారతీయ సాంప్రదాయమంతా అక్కడే వుంది. కాసేపు నేను మన దేశంలో వున్నానేమో అనుకున్నాను. మగవాళ్ళంతా హడావిడిగా అటూ యిటూ తిరుగేస్తున్నారు. నాకు అనుమానం:

"ఇండియా జాతీయ గీతం పాడుతారా? అమెరికా జాతీయ గీతం పాడుతారా?" పోనీ, రెండూనూ అని శేషుశర్మ గారి జవాబు. మనం యిక్కడ మనదైన సాంప్రదాయం పాటిద్దాం. కవి సమ్మేళనములో ఆరుద్ర గారు, రామలక్ష్మి గారు, లవణం గారు, హేమలతా లవణం గారు, యద్దనపూడి సులోచన గారు, శొంఠి శారదాపూర్ణ గారు, జయప్రద గారు, గుమ్మడి గారు, రామకృష్ణ గారు.. ఇంకా పెద్దలందరూ వేదిక నలంకరించారు. కవితా గోష్ఠి కార్యక్రమం చక్కగా జరిగింది. తరువాతి కార్యక్రమం అష్టావధానము మేడసాని మోహన్ గారిచే. ఇది రంజకంగా వుంది. ఇది కొంత ఆలస్యమయినందున మధ్యాహ్న కార్యక్రమాలు కొంత ఆలస్యమయ్యాయి. సాధ్యమయినంత వరకు కార్యక్రమాలన్నింటినీ చూద్దాం అనుకున్నాము.

మన దేశంలో నివసించడంలో మన సంస్కృతిని ఎక్కడ కాపాడుకుంటున్నాము? ఏ ఏ మార్గాలను అవలంబిస్తున్నాము? తెలుగు ప్రజలకు మానసిక తృప్తి, శాంతి లభించాయా? మన పిల్లలకు మన మతం, మన ఆచారాల మీద మమత ఏర్పడిందా? తెలుగు పిల్లల ప్రవర్తనా విధంలో మార్పు ఏమైనా వుందా? వగైరా, వగైరాల మీద మాట్లాడమంటే ఆనాటి చర్చ. అసలు నేను మాట్లాడదలుచుకోలేదండీ! ఎందుకంటే తెలుగువారు రెండుగా చీలిపోయారట. నాకు యిక్కడా, అక్కడా కూడా ఏం చెప్పాలో తెలియడం లేదు. కులతత్వ మరాచారము ఇక్కడ వరకూ వచ్చింది. నోరు మూసుకున్నట్లుంటేనే బాగుంటుంది కదండీ. వేదిక నలంకరించిన పెద్దలు చాలా మంది వున్నారు. ఇదండీ మన సాంప్రదాయం.

ఆరుద్ర గారి గ్రంథావిష్కరణ కార్యక్రమం చాలా బాగుంది. ఆయన కృషి చేసిన మన చరిత్రను 14 సంపుటాలుగా వివరణ ఎంతో బాగుంది. రామోజీరావు గారి కులతత్వాల మీద విమర్శ యధార్థమైన ఎంతో బాధ అనిపించింది. మన దేశములో రాజకీయ వాతావరణమంతా ఈ కులతత్వాల మీదే ఆధారపడి రాష్ట్రాలను, దేశాన్ని నాశనం చేస్తోంది. అది అమెరికా వరకూ వ్యాపించిందని మాతృభూమికి వేలాది మైళ్ళలో మీరు సాంఘిక జీవనంలో మాతృభూమి గర్వపడేలా జీవించండి అన్న ఆయన ఉపన్యాసం బాగుంది.

నాటకములు, నాటికలు, పాటలు, పద్యాలు, నృత్యాలు, లలిత సంగీత కార్యక్రమాలు, సినీ కళాకారుల హాస్య నాటికలు, అన్నీ యథాతథంగా అనుకున్న ప్రకారం జరిగాయి. రెండు రోజుల కార్యక్రమాలు చూసి అందరం యథావిధిగా అదే బస్సులో బయలుదేరి న్యూజెర్సీ చేరాము. రెండు రోజులూ మరపురాని, మరువలేని మధుర సంఘటనగా మిగిలిపోయింది.

ANSWERS TO THIS MONTH'S 20 QUESTIONS

1. The two most commonly grown tobacco plants are : Nicotiana tabacum (most common) and Nicotiana rustica. The genus was named after Jean Nicot, the French ambassador to Lisbon, who sent the seeds of N. tabacum to Queen of France, from where the spread of tabacco smoking filled all empires.
2. Precisely how smoking came into existance is not known; but Columbus noted the American Indians smoking the leaves of tobacco; he brought the smoking, the leaves, and the seeds to Europe. American Indians believed that it had medicinal properties and, smoking was there in all their rituals.
3. All tropical countries can grow tobacco; more than 60 countires, including Autralia, parts of England, Europe (where good sunshine is available for at least 120 days in a year with no frosting conditions), can grow tobacco.
4. Virginia, N.Carolina, Maryland, Ohio, Kentucky, Tennesee, Missouri, and South Carolina are the chief producers; leader is North Carolina.
5. Technically all coutries which do not produce tobacco, have to import tobacco or cigarettes or cigars etc. Believe it or not, Japan is the leading importer from USA, although it produces its own tobacco !
6. N.tabacum grows to about 6 feet, while N. rustica grows to 3-4 feet. Either of them have 16-20 leaves (useful) at their maturity. The plants are cut at about their time of flowering and all part of the plant are used for different purposes. The best leaves, after curing are used for cigarettes. The central vein of the leaf is taken out and is used for snuff.
7. 'Curing' or drying of the leaf without loosing all of its moistre completely, is done by many methods : Flue-curing, air curing, fire curing etc.
8. Phillips Morris's manufacturing plant at Richmond, Va
9. I L T D's plant at Chirala, Andhra Pradesh
10. It is a misnomer. Indian tobacco plants are mostly of N.rustica and their hybrids; the plants are ready for harvesting within 100-110 days.
11. Snuff is made by fermenting fire cured leaf and stem, and grinding it; some salts and flavourings are added. Chewing tobacco is usually a low-grade tobacco that has been treated with honey or licorice to make it moist and chewy. Pipe tobacco also is usually from a low grade tobacco and after grinding it into shredded rag, aromatics and other scents added.
12. Top grade tobacco, after necessary curing, and adjusting its moistre content and adding sweetening or flavouring agents in a variety of secret ways, is fed into machinaries to make fine shredded rag, later fed into cigarette making machines at right temparature and moistre. Modern machines produce 1000 cigarettes a minute; and a 'plant' has at least 6 such machines.
13. Cuba , world famous for cigars, produces its tobacco cultivated under artificial shading cloth to produce tobacco leaves which retain moistre, and remain soft and pliable. The best cigars are hand made, mostly !
14. You guessed it right ! Tobacco cultured in Turkey, Greece, Bulgaria Yugoslavakia (Mediterranean climate countries) grow this special type.
15. It varies from plantation to plantation, but in general, the leaves are left in the plant (the old and withered are thrown away) for 100-120 days. Some varieties in India are cut as soon as the leaf turns dark green and curing starts from then. This is done in Mediterranean countries also.
16. Sure ! Like any other plant, they exhibit their nutrional deficiency, water deficiency, by lack of their color and lustre and change of green to yellow color or even withering (ageing)much earlier than usual.
17. Yes, it is a big problem. It is a cash crop and has a high demand. Although the tobacco leaves can be stored for as much as 16 years without loosing its flavor in ideal circumastances, overproduction was a big problem in the past. Many governments has controlled the productions by issueing licenses and qualtiy controls.
18. Tobacco was definitely prooved to cause many diseases; in answer to these warnings from medical profession and on government's advice, in 1972, the cigarette manufacturers agreed to put a health warning on all their advts.
19. Cigars are made by wrapping a binder leaf around a bunch of cut filler leaf.
20. 1. Cancers of tongue, lips, mouth, lungs, and respiratory passages.
    2. Heart attacks, angina, poor circulation etc.
    3. Heartburn, stomach ulcers, poor appetite, poor digestion etc.

**JYOTHI SILKS & SAREES**
889 Edwards Road, Suite D23
Parsippany, NJ 07054
(201) 882-2829

Importers & Retailers

SILK SAREES * SILK SAREES * SILK SAREES

Pure Mysore Silk, Zari, Crepe, Plain & Printed Sarees

EVERY SAREE COMES WITH A BLOUSE PIECE

*****

*AND ALSO*

*Custom Made 22K Gold Jewelry*
*Made to Order As Per Samples*


THE TELUGU FINE ARTS SOCIETY, INC.
(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.

Telugu Fine Arts Society

తెలుగు కళాసమితి

## MEMBERSHIP APPLICATION FORM

19___(New/Renewal)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) ________ Last ________ First

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) ________ Last ________ First

CHILDREN/: DATE OF BIRTH ________ ________

ADDRESS: ________ No. Street

________ City State/Zip Code

PHONE: ________ Home ________ Office

OCCUPATION: ________ Member's ________ Spouse's

I do not have any objection to publish my name/spouse's name/ children's names/chilrdren's ages/dates of birth/address/phone number/my occupation/spouse's occupation/ in TFAS annual directory. (PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

SIGNATURE:________ DATE:________

MEMBERSHIP: ( ) LIFE $125 ( ) FAMILY $20/YR
( ) SINGLE $15/YR ( ) STUDENT $10/YR

**Please make checks to TELUGU FINE ARTS SOCIETY and mail along with duly completed application form to:**
**TFAS, P.O. BOX 11104, NEW BRUNSWICK, NJ 08906.**

Children of the members automatically become members of the TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.


WE CAN SAVE YOU MONEY
**VISITOR'S MEDICAL INSURANCE**
NO AGE LIMIT • BEST RATE IN TOWN
MORE THAN ONE COMPANY TO CHOOSE FROM

CALL:
**RAMESH PATEL**
**1-800-344-9540**

CIA COMMUNITY INSURANCE AGENCY INC
QUALITY SERVICE TO THE COMMUNITY SINCE 1980


Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society by THIRD CLASS BULK MAIL. The US Postal Authorities tell us that it normally takes one to three weeks to deliver. We cannot afford to send it by First Class Mail as it costs about $0.85 per issue. **The Post Office will not redirect the Third Class Mail unless specific instructions are given to the mail person.** When the magazine is returned to (as we have specified that the address correction is requested) TFAS is charged $0.30 -$0.45 for each such returned issue. **Therefore it is imperative on the part of the members to send in their CHANGES IN ADDRESSES AS SOON AS THEY ARE AVAILABLE.** Telugu Jyothi is the only Telugu Magazine published in the United States and distributed nationally to all members since 1984 without fail. Please help us to help you.

Change in Address:
Name:________
Address:________

City/State/Zip Code________

తెలుగువారికి ప్రత్యేక వసతులతో తెలుగులో వ్యవహారం

# TASNEEM, M.D.,

PEDIATRICS

Infants, Children and Adolescents

**Office Hours By Appointment**

**136-30 Sanford Avenue, Suite B**
**Flushing, NY 11355**

**(718) 358-3100**

---

# LAKSHMI VADAPALLI, M.D.

Board Certified in Internal Medicine

* SPECIALIZING IN DIABETES *

New Patients Always Welcomed

Accept Co-Med, Medicare, Pro-Care, Healthways

**(201) 821-0873**

**1950 Highway 27**
**North Brunswick, NJ 08902**

Call for Hours and Appointment
Weekend and Evening Hours Available

---

**WITH BEST COMPLIMENTS FROM**

Dr. PRASAD R. GUDAVALLI

and

GOOD CARE NURSING AGENCY

1 Hanson Place, Suite 1412
Brooklyn, NY 11243

**(718) 622-4300**

---

Corals, Pearls, Jade, Crystals
Turquoise and Costume Jewelry
AT DISCOUNT PRICES

# NEETHA CORALS

IMPORTER

Call: Neeta Acharya
34-36, 70th Street
Jackson Hts. NY 11372

* 4 Blocks from Sam & Raj
* 2 Miles from Hindu Temple via Northern Boulevard
* Open 7 days by appointment
* Mail Orders Welcomed

**(718) 779-2947**

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07507

**Phone: (201) 423-4444**
**Fax: (201) 423-4459**

AUTHORIZED AGENT FOR AIR INDIA

FULLY COMPUTERIZED SYSTEM

FRIENDLY & COURTEOUS SERVICE

ASSISTANCE WITH VISAS

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL PLANNING

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call

**Satyam or Shanthi Srikonda, CTCs**

Hours
Mon, Thurs, Fridays: 10 am - 7 pm
Tue, Wednesdays: 10 am - 6 pm
Saturday: 10 am - 2 pm

AMERICAN EXPRESS **Travel Agency** Representative

Member
ASTA
American Society of Travel Agents

# SAM & RAJ





**NEW YORK'S NEWEST LANDMARK**

Sam Raj

KING OF OVERSEAS AND DOMESTIC APPLIANCES

SEIKO AND CITIZEN WATCHES - UP TO 50% OFF
•
LARGE SELECTION OF COLOR TV'S
•
STEREO
•
LARGE SELECTION OF HOUSEWARE PRODUCTS
•
MICROWAVE OVENS, MAJOR APPLIANCES, TELEPHONES
•
ALL KINDS OF AUDIO AND VIDEO CASSETTES
•
LARGE SELECTION OF CAMERA, V.C.R.'s & CAM CORDERS
•
CANON COPIERS

(718) 651-6969

(718) 446-1004

Sam and Raj

**The Appliance People**
37-08 74th Street, Jackson Heights, N.Y. 11372
(718) 651-6969 / (718) 651-6971

**Transfer of residence customers should call for special deals on all major appliances and shippings**

Open 7 Days A Week • Years of Savings & Service